


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 12 డిసెంబర్ 2025 | 10 పేజీలు




# తొలి దశ పంచాయతీ
# పోలింగ్ ప్రశాంతం



- ఉదయం 7 గంటల నుంచే ఓటర్ల రద్దీ
- ఎన్నికల నిర్వహణలో అధికారుల జాగ్రత్తలు
- పోలింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రత
- ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ముగింపు
- తొలిదశ ఫలితాలతో ఆశావహుల్లో విజయోత్సాహం

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా జరిగిన తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తి ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు చివరికి మొదటి దశలో గొడవలు, ఉద్రిక్తతలు లేకుండా ప్రజాస్వామ్య పండుగలా సాగాయి.ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం 1 గంట వరకు సాగగా, అనంతరం క్యూలో నిలబడ్డ ఓటర్లు తన ఓటును వినియోగించుకునేలా రెండు గంటల పాటు అదనపు సమయం కల్పించారు. గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలు తెల్లవారుజామునే కదలికతో కిక్కిరిశాయి. ఓటు హక్కు వినియోగించుకోవాలన్న ఉత్సాహంతో మహిళలు, వృద్ధులు కూడా భారీగా పాల్గొన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎక్కడికక్కడ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు. సున్నిత, అత్యంత సున్నిత కేంద్రాల్లో అదనపు ఫోర్స్‌ను మోహరించడం, మొబైల్ టీములు పర్యటించడం వల్ల ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కోలేదు. పోలింగ్ ముగిసిన వెంటనే అంచనా వేసిన ఫలితాలు వెలువడటం ప్రారంభమయ్యాయి. తొలి దశలో విజయం సాధించిన అభ్యర్థుల శిబిరాల్లో ఆనందోల్లాసం నెలకొంది. గ్రామ వీధుల్లో డప్పుల శబ్దం, మద్దతుదారుల నినాదాలు, పూలదండలతో అభినందనలు సందడి చేశాయి. అధికారులు తీసుకున్న సమగ్ర చర్యలు, పోలీసుల అప్రమత్తత, ప్రజల సహకారంం ఈ మూడు కలిసి ఎన్నికలను విజయవంతంగా ముగిశాయి. (వివరాలు లోపలి పేజిల్లో)




## ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణ

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- వివిధ గ్రామాల్లో పోలింగ్ ప్రక్రియ పరిశీలన

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో





నర్సయ్య సార్ కు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా
## “సేవ రత్న” అవార్డు ప్రధానం...

2లో

- నర్సయ్య సార్ కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రశంసలు..
- వయోవృద్ధుల సేవలో తరిస్తున్న మల్లుగారికి దక్కిన గౌరవం
- అనాధ వృద్ధుల ఆత్మబంధువు నర్సయ్య గౌడ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలి.
- రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

సూర్య గంభీరావుపేట






## నర్సయ్య సార్ కు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా

# “సేవ రత్న” అవార్డు ప్రధానం...

**సూర్య గంభీరావుపేట**

అనాథ వృద్ధుల ఆత్మబంధువు నర్సయ్య గౌడ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని,సొంత ఇంటిలో 20 సంవత్సరాల నుండి ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం తీసుకోకుండా “మా అనాథ అభాగ్యుల వృద్ధాశ్రమం” నెలకొల్పి నడిపిస్తూ అనాథ వృద్ధులను అక్కున చేర్చుకొని అన్ని తానై సేవలు చేస్తూ ప్రస్తుతం 31 మంది అనాథ వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తూ వృద్ధాశ్రమం నిర్వహించడం చాలా ఆదర్శనీయమని నర్సయ్య గౌడ్ సేవలను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రశంసించారు. గురువారం హైదరాబాద్ రవీంద్ర భారతి లో 9వ తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఫార్మేషన్ డే సందర్భంగా.. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాథ వృద్ధాశ్రమం నిర్వాహకులు, జాతీయ నంది అవార్డు గ్రహీత మల్లు గారి నర్సయ్య సార్ కు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా “ సేవా రత్న” పురస్కారం ప్రధానం చేశారు. నర్సయ్య గౌడ్ సార్ విద్యార్థి జీవితం నుండి




సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రభుత్వ ఉద్యోగం వదులుకొని, తన జీవితాన్ని ఊపిరి పోసిన ఊరికే అంకితం చేసి గ్రామంలో దాదాపు 40ఏళ్లుగా సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, గత 20 ఏళ్లుగా తన సొంత ఇంటిలో స్వచ్ఛందంగా ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం తీసుకోకుండా “మా అనాథ వృద్ధాశ్రమం” నడుపుతూ ఎందరో అభాగ్యులను అనాథ వృద్ధులకు ఆశ్రయం కల్పించి స్వయంగా తానే సేవలందిస్తున్న సేవలకు గుర్తింపుగా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఫార్మషన్ డే సందర్భంగా. మల్లు గారి నర్సయ్య గౌడ్ సార్ కు” సేవా రత్న అవార్డు చే సత్కరించారు. ఈ జాతి సంపద అనాథ వృద్ధుల సదా సమాజంలో గౌరవంగా ఆనందంగా ప్రశాంతంగా ఉన్నప్పుడే మానవ విలువలు పరిఢవిల్లుతాయని వృద్ధాప్యాన్ని గౌరవించాలి కానీ అవమానించకూడదని వయోవృద్ధులను ఆదరించి అన్ని విధాలుగా అండగా ఉండి వారికి ఆనందాన్ని పంచాలని సేవా రత్న అవార్డు గ్రహీత మల్లు గారి నర్సయ్య గౌడ్ అన్నారు. ఈ అవార్డు పొందడం మా వృద్ధుల పెద్దల ఆశీర్వాదంగా భావిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రిటైర్డ్ హైకోర్టు జడ్జి బి చంద్రకుమార్, ఉమెన్ చిల్డ్రు డెవలప్మెంట్, సీనియర్ సిటిజన్, గవర్నమెంట్ సెక్రెటరీ అనిత రామచంద్రన్ ఐఏఎస్, మాజీ ఎమ్మెల్యేలు, సుధాకర్ రెడ్డి, కోదండరాం, ప్రభాకర్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ , సీనియర్ ట్రాన్స్ జెండర్స్ పర్సన్స్ డైరెక్టర్ బి శైలజ, ప్రొఫెసర్ మానసా చెన్నప్ప, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి నరసింహారావు, జనరల్ సెక్రెటరీ పివిఎస్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.రామడుగు మండలం వెదిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని, గంగాధర మండలం కురిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని, గంగాధర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని, కొత్తపల్లి మండలం బద్దిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని గురువారం కలెక్టర్ సందర్శించారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరిచూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీలో ఉన్న సర్పంచి, వార్డు సభ్యుల అభ్యర్థుల జాబితాను పరిశీలించారు. గ్రామ పంచాయతీల పరిధిలో ఓటర్ల సంఖ్య పోలింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలని రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. మధ్యాహ్నం ఒంటి గంటలోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఒకటి తర్వాత ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రం గేటు లోపలికి అనుమతించకూడదని కలెక్టర్ అక్కడి ఎన్నికల అధికారులను ఆదేశించారు.

## పోలింగ్ కేంద్రం పక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సూర్య గంగాధర**

గంగాధర మండలం కురిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పోలింగ్ ప్రక్రియను పరిశీలిలించారు. పోలింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటర్ లకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన సూచనలు సలహాలు ఇచ్చారు.



## కరీంనగర్‌లో ప్రశాంతంగా తొలిదశ గ్రామ పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు

### - సీపీ గౌష్ ఆలం పర్యవేక్షణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లాలో తొలిదశ గ్రామ పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ శాంతియుత వాతావరణంలో కొనసాగుతోంది. కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం గారు మొదటి దశ ఎన్నికలు జరుగుతున్న ఐదు (05) మండలాల్లోని పలు ఓట్ల లెక్కింపు కేంద్రాలను గురువారం ప్రత్యక్షంగా సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు.సీపీ గౌష్ ఆలం ఎన్నికల నిర్వహణకు కేటాయించిన పోలీసు సిబ్బందిని, ఓట్ల కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని ఈ సందర్భంగా ఆయన అధికారు



లకు, సిబ్బందికి సూచించారు.ఓట్ల లెక్కింపు జరుగుతున్న ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామని, సరిపడా బలగాలను కేటాయించామని సీపీ తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే 05 మండలాల పరిధిలో 163 సెక్షన్ (భారతీయ నాగరిక సురక్ష సంహిత) అమలులో ఉందని సీపీ స్పష్టం చేశారు. ఈ సెక్షన్ ప్రకారం, ఐదు (05) కంటే ఎక్కువ గుమిగూడుట నిషేధం అని తెలిపారు. అంతేకాకుండా, గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించుట పూర్తిగా నిషేధం అని తెలిపారు.ఈ నియమాలను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుని, కేసులు నమోదు చేస్తామని సీపీ హెచ్చరిం చారు.తొలిదశ గ్రామ పంచాయతీ ఎన్నికలు, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ముగిసేలా కరీంనగర్ పోలీస్ యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందని సీపీ గౌష్ ఆలం తెలిపారు.

# బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**- మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మొగిలి శేఖర్, సొల్ల భీమన్న**

**- కాళేశ్వరం పేరుతో కమిషన్లు తీసుకోవడమే మాజీ మంత్రి హరీష్ రావు విజన్**

**- కష్టాల్లో తన వెంట, పార్టీ వెంట ఉన్న కార్యకర్తలను మర్చిపోయే వ్యక్తిని కాదు**

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి:**

నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మొగిలి శేఖర్, మాజీ జెడ్పీటీసి సభ్యులు సొల్ల భీమన్న, జైన సహకార సంఘ చైర్మన్ సొల్ల నరేష్, ఉత్తమ రైతు ప్రెసిడెంట్ గడ్డం సత్యనారాయణ గౌడ్, బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, పలువురు నాయకులు, కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సాధారణంగా స్వాగతం పలుకుతున్నామని, ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా, విప్ గా, రాష్ట్ర మంత్రిగా మీ ముందు కొనసాగడం జరుగుతుందని అన్నారు. 2009 నుండి ఇప్పటి వరకు అనేక కష్టాలు ఎదురైనా ప్రజలను నమ్ముకొని వారి కష్ట సుఖాల్లో ఎల్లప్పుడూ ఉండటం జరిగిందని అన్నారు. కష్టాల్లో తన వెంట పార్టీ వెంట ఉన్న కార్యకర్తలను మర్చిపోయే వ్యక్తిని కాదని, పార్టీ కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ ముందు ఉన్న కార్యకర్తలకు కాపాడుకుంటామని, రోళ్లవాగు ప్రాజెక్టును పూర్తి చేస్తామని, రానున్న పుష్కరాలు కూడా అందరి సలహాలు, సూచనలు తీసుకొని ముందుకు వెళ్తామని తెలిపారు గోదావరి పుష్కరాల విషయంలో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడటం జరిగిందనీ వారితో కూడా ఈ ప్రాంతానికి నిధుల కేటాయింపులో ప్రత్యేకంగా శ్రద్ధ చూపాలని కోరడం జరిగిందనీ, దానికి ముఖ్యమంత్రి స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిని కలవడానికి కూడా కనీసం మంత్రులకు అపాయింట్మెంట్ దొరికేది కాదనీ, కానీ ఇందిరమ్మ రాజ్యంలో నేను స్వయంగా ముఖ్యమంత్రితో మంత్రిగా ఉన్నప్పుడే కాకుండా విప్ హోదాలో కూడా వారి పక్కన కూర్చుని వారితో మాట్లాడే అవకాశం మాకు ఉందనీ అన్నారు. ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ పేదలకు



సంబంధించిన సంక్షేమ పథకాలను అందించడం జరిగిందనీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డ చేపట్టిన గ్లోబల్ సమ్మిట్ పైన బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి హరీష్ రావు ఒక విజన్ లేని సమ్మిట్ అని ఆరోపణలు చేయడం జరిగిందని, కాళేశ్వరం పేరుతో కమిషన్లు తీసుకోవడమే వారికి తెలిసిన విజన్ అని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో అవకాశాలు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో మన పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించే విధంగా కష్టపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, నాయకులు చిలుముల లక్ష్మణ్, సీపతి సత్యనారాయణ, సుముక్, సింహరాజు ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 12 డిసెంబర్ 2025



# గ్రామపంచాయతీ మొదటి దశ పోలింగ్ ప్రశాంతం

### - రాజన్న సిరిసిల్ల జిల్లాలో 79.57 శాతం పోలింగ్ నమోదు

### - మొత్తం 1,11,148 ఓట్లలో పోలైన ఓట్లు 88,442

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి దశ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడంతో పోలింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగింది. జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగర్వాల్ తో పాటు అదనపు కలెక్టర్ గడ్డం నరేష్, జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల ప్రక్రియను సమీక్షించారు. జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆధ్వర్యంలో ఎన్నికల సందర్భంగా గట్టి భద్రత ఏర్పాటు చేశారు. ఎస్పీతో పాటు పోలీసు ఉన్నతాధికారులు పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తూ ఎన్నికలు సజావుగా సాగేలా చర్యలు తీసుకున్నారు. మొదటి ఫేజ్ ఎన్నికల సందర్భంగా జిల్లాలో 79.57 శాతం పోలింగ్ నమోదు అయింది. చందుర్తి, కోనరావుపేట, రుద్రంగి, వేములవాడ



అర్బన్, వేములవాడ రూరల్ మండలాల్లో గురువారం పోలింగ్ నిర్వహించారు. ఐదు మండలాల్లో కలిపి మొత్తం 1,11,148 ఓట్లు ఉండగా, 88,442 పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 79.57 శాతం పోలింగ్ నమోదు అయింది.

**- మండలాల వారిగా ఓటర్లు**

**- నమోదు అయిన పోలింగ్ శాతం**

వేములవాడ రూరల్ మండలంలో మొత్తం ఓటర్లు 18,825 మంది ఉండగా, 15,525 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 82.47 శాతం నమోదు అయింది. కోన రావుపేట మండలంలో మొత్తం ఓటర్లు 34,641 మంది ఉండగా, 28,420 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 82.04 శాతం నమోదు అయింది. చందుర్తి మండలంలో మొత్తం ఓటర్లు 28,094 మంది ఉండగా, 21,823 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.68 శాతం నమోదు అయింది. వేములవాడ అర్బన్ మండలంలో మొత్తం ఓటర్లు 18,492 మంది ఉండగా, 14,687 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 79.42 శాతం నమోదు అయింది. రుద్రంగి మండలంలో మొత్తం ఓటర్లు 11,096 మంది ఉండగా, 7,987 మంది ఓటు హక్కు వినియోగించు కున్నారు. 71.98 శాతం నమోదు అయింది.









# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

### - 71.98 శాతం పోలింగ్ నమోదు

### - స్వంత గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన పోలింగ్ ఎటువంటి సంఘటనలు జరుగకుండ ప్రశాంతంగా ముగిసింది. కట్టుదిట్టమైన భద్రత బలగాల మధ్య ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రుద్రంగి మండలంలో 11098 మంది ఓటర్లుండగా 7987 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలో మొత్తం 71.98 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మండల కేంద్రంలో మొత్తం 8633 ఓటర్లుండగా 16 బూత్లలో 6145 మంది, మానాల గ్రామంలో మొత్తం 1830 ఓటర్లుండగా 14 బూత్లలో 3 బూత్లు ఎకగ్రీవం కాగా 11 బూత్లలో 1343 మంది, దేగావత్ తండాలో మొత్తం 633 ఓటర్లుండగా 6 బూత్లలో ఒక బూత్ ఎకగ్రీవం కాగా 5 బూత్లలో 431 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. తన స్వంత గ్రామమైనా రుద్రంగిలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కుటుంబ సమేతంగా వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. జిల్లా ఎస్పీ మహేష్ బి గితే రుద్రంగి, మానాల, దేగావత్ తండాలలోని పోలింగ్ బూత్లను పరిశీలించారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మండల కేంద్రంలోని పోలింగ్ బూత్లోని కౌంటింగ్ను పరిశీలించి ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు. ఎంసీసీ పాటిస్తూ వార్డు సభ్యులు, సర్పంచ్ ఫిలితాలు ప్రకటించి పరోక్ష పద్ధతిలో ఉపసర్పంచ్ ఎన్నికలు ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, సీఐ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీఓ నటరాజ్, ఎస్ఐ శ్రీనివాస్, ఎఓ ప్రియదర్శిని, ఎంపీఓ రాజేశ్వర్ తో పాటు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శాతవాహన విశ్వవిద్యాలయం హాస్టల్ పరిస్థితిపై ఎబివిపి ఆందోళన

**- ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్**

**సూర్య కరీంనగర్**

శాతవాహన యూనివర్సిటీ ప్రారంభం నుంచి సమస్యలు వెంటాడుతున్నప్పటికీ ప్రభుత్వాలు, అధికారులు చర్యలు తీసుకోకపోవడం విచారకరమని ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ అన్నారు. రెగ్యులర్ VC వచ్చినా హాస్టల్ మౌలిక వసతులు దయనీయంగా మారాయని, మెస్‌లో అవకతవకలు రోజురోజుకు పెరుగుతున్నా అధికారులు కనీస విచారణ చేయడంలేదని విమర్శించారు. బాయ్స్ హాస్టల్ వార్డెన్ విద్యార్థులపై దురుసు



ప్రవర్తన, ఇష్టారాజ్యం కొనసాగుతున్నా యూనివర్సిటీ అధికారులు గుడ్డిగా చూసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. లైబ్రరీకి సరైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ లేకపోవడంతో చదువులో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, తరచూ లైబ్రరీ మూసివేయడం విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేస్తోందని తెలిపారు. హాస్టల్ సమస్యలు, మౌలిక వసతుల లోపాలను వెంటనే పరిష్కరించాలని రాకేష్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో యూనివర్సిటీలో ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.

## తొలిదశలో సత్తా చాటిన బీజేపీ బలపర్చిన అభ్యర్థులు

**- రెండో, మూడో దశ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం**

**- కరీంనగర్ పార్లమెంట్ బీజేపీ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు**

**సూర్య కరీంనగర్**

తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపర్చిన అభ్యర్థులు సత్తా చాటారని ఆ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు తెలిపారు. తొలి దశ ఎన్నికల్లోనే 30 పైగా స్థానాల్లో గెలుపొందడం సంతోషంగా ఉందన్నారు. ఈ మేరకు గురువారమొక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 14న జరగబోయే రెండో విడత, 17న జరగబోయే మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థులే అత్యధిక స్థానాల్లో గెలుపొందడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఆయా అభ్యర్థులంతా పోలింగ్ జరిగే వరకు అప్రమత్తంగా ఉంటూ ప్రతి ఒక్క ఓటర్ ను కలిసి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతో పాటు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమనే విషయాన్ని తెలియజేయాలని కోరారు.

## ద్రోణాచార్య విద్యార్థులకు భారత సైన్యంలో ఉద్యోగాలు

**09 సూర్య కరీంనగర్**




ద్రోణాచార్య డిఫెన్స్ అకాడమీలో ఇంటర్మీడియట్ చదువుతూనే భారత సైన్యంలో ఉద్యోగాలు సాధించిన 38 మంది పూర్వ విద్యార్థులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ఎస్విజేసి ద్రోణాచార్య విద్యాసంస్థల చైర్మన్ ఊటుకూరి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, విద్యతో పాటు డిఫెన్స్ శిక్షణ అందిస్తూ యువతకు దృఢమైన భవిష్యత్తు అందించడమే తమ లక్ష్యమన్నారు. సంస్థ డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ మాట్లాడుతూ, నైపుణ్యం గల కోచ్‌లు, విశాలమైన మైదానం, ఉన్నత ప్రమాణాలతో కూడిన శిక్షణ వల్లే పెద్ద సంఖ్యలో విద్యార్థులు సైన్యంలో ఎంపిక అవుతున్నారని తెలిపారు. సైన్యంలో చేరిన అభ్యర్థులు కూడా ద్రోణాచార్య అకాడమీలో పొందిన శిక్షణే విజయంలో కీలకమని అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు కాంతాల రామ్ రెడ్డి, వంగల సంతోష్ రెడ్డి, వర ప్రసాద్, అధ్యాపకులు, కోచ్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపి సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు

**- బీజేపి నాయకులు కరీంనగర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు**

**సూర్య కరీంనగర్**



మొదటి విడుత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో బలపరిచిన బీజేపి సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించిన ప్రజలకు బీజేపి నాయకులు కరీంనగర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కరీంనగర్ లో గురువారం పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ...మొదటి దశ ఎన్నికల్లో అధిక స్థానాల్లో విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా...దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం ద్వారానే గ్రామాల సంక్షేమం అభివృద్ధి సాధ్యమని గ్రహించిన ప్రజలు భారత జనతా పార్టీ సర్పంచ్ అభ్యర్థులను ఆధరించి భారీ మెజారిటీతో గెలిపించడం శుభ సూచకం అన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారి నాయకత్వంలో గ్రామాల అభివృద్ధి సాధ్యమనే బరోసాతో ప్రజలు బీజేపీ సర్పంచులను గెలిపించడం జరగిందని అన్నారు. భారతీయ జనతా పార్టీ సర్పంచ్ లను గెలిపించిన ప్రజలకు... వారిని బలపరిచి మద్దతు తెలిపిన బీజేపీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు, విడుదల చేసే నిధుల ద్వారానే పల్లేలు అభివృద్ధి బాట పడుతాయని రెండో దశ, మూడో దశ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో బీజేపి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు పిలుపు నిచ్చారు. నరేంద్ర మోడీ ప్రభుత్వంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో గ్రామాల అభివృద్ధి సాధ్యమని పిలుపునిచ్చారు.

# అంతర్గాంలో సర్పంచ్ అభ్యర్థి నోముల రమ్య శేఖర్ రెడ్డికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

**- ఉప సర్పంచ్‌గా తన భర్త చేసిన అభివృద్ధి వివరిస్తూ ప్రచారంలో ముందంజలో ఉన్న రమ్య**

**- యువ నాయకత్వాన్ని కోరుకుంటున్న గ్రామస్థులు - ఉంగరం గుర్తు వైపు ఓటర్ల చూపు**

**- రమ్య శేఖర్ రెడ్డి గెలుపు ఖాయమంటున్న రాజకీయ విశ్లేషకులు**

**సూర్య జగిత్యాల రూరల్**

జగిత్యాల రూరల్ మండలం అంతర్గాంలో సర్పంచ్ అభ్యర్థి నోముల రమ్య శేఖర్ రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని స్థానికంగా చర్చ కొనసాగుతుంది. ఎల్లవేళలా గ్రామాన్ని అంటిపెట్టుకుని ఉంటూ ప్రజా సేవను తన బాధ్యతగా భావించి ఉప సర్పంచ్ గా తన భర్త శేఖర్ రెడ్డి గ్రామంలో చేసిన అభివృద్ధిని  స్ఫూర్తిగా తీసుకుని సర్పంచ్ అభ్యర్థిగా రమ్య బరిలో నిలిచారు. భర్త శేఖర్ రెడ్డి సూచనలు, సహాయ సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి చేసి జిల్లాలో ఆదర్శ గ్రామ పంచాయతీ గా తీర్చి దిద్దుటకు ఇప్పటి నుండే ప్రణాళికలు రూందించుకున్న నోముల రమ్య శేఖర్ రెడ్డికి ఉంగరం గుర్తు కేటాయించగా ఓటర్లు ఉంగరం గుర్తు వైపే మొగ్గు చూపుతున్నారు. మరోవైపు ఈ సారి గ్రామ ప్రజలు యువ నాయకత్వాన్ని కోరుకుని వారి పాలనలో హైటెక్ అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ నోముల రమ్య శేఖర్ రెడ్డిని సర్పంచ్‌గా గెలిపిస్తే తాము కోరుకుంటున్న అభివృద్ధి జరుగుతుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో



ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సహకారంతో ఇల్లు లేని వారికి ఇల్లు, అర్హులకు ఇందిరమ్మ ఇల్లు, గ్రామంలో డ్రైనేజీలు, వీధి దీపాలు సక్రమంగా ఉండేలా చూస్తూ పారిశుద్ధ కార్మికుల సంఖ్యను పెంచుతానని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. రాజ మహమ్మద్ ఖాళీ స్థలం నుండి కంపెనీ నారాయణ ఇంటికి పోయే దారిలో ఉన్న మురికి కాలువ సమస్యకు శాశ్వత పరిష్కారం చేపడతామన్నారు. అర్హులైన ప్రతి రైతు పొలానికి దగ్గర్లో కరెంటు స్తంభం ఉండేలా చూస్తానని, ప్రతి వాడకి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎల్లవేళలా పర్యవేక్షిస్తానని భరోసా కల్పిస్తున్నారు. గ్రామంలో తాగునీటి సమస్యను తీరుస్తానని, గ్రామంలో వివాహం జరిగే ప్రతి ఆడపడుచుకి పూలు, పండ్లు, చీర, సారే కానుకగా ఇస్తానని ప్రచారం చేస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. గ్రామంలో పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతానని, గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని ప్రజలకు వివరిస్తున్నారు. గ్రామంలో చత్రపతి శివాజీ ప్రతిమను ప్రతిష్టించి ప్రతి సంవత్సరం వారి జయంతిని ఘనంగా నిర్వహిస్తానని మాట ఇస్తున్నారు.గ్రామంలో అనువైన స్థలం చూసి బస్టాండ్, కమాన్ ఏర్పాటుకు కృషి చేస్తానని, వీధి కుక్కలకు అరికట్టుటకు అన్ని చర్యలు తీసుకుంటూ గ్రామానికి వైకుంఠ రథాన్ని రెండు నెలల్లో ఏర్పాటు చేస్తానని నోముల రమ్య శేఖర్ రెడ్డి చేస్తున్న ప్రచారానికి ఓటర్లు ఆకర్షితులవుతూ వాడవాడలా ఆదరిస్తూ ఆశీర్వదిస్తున్నారు. వీరికి రోజురోజుకు గ్రామంలో పెరుగుతున్న ఆదరణ చూస్తే సర్పంచ్ గా గెలవడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# అర్పపల్లిలో సర్పంచ్ అభ్యర్థి ఎండబెట్ల ప్రసాద్‌కి పెరుగుతున్న ఆదరణ

**- మొదటిసారి ప్రజాక్షేత్రంలో దూసుకుపోతున్న యువ నాయకుడు**

**- కత్తెర గుర్తు వైపు ఓటర్ల చూపు - గెలుపు ఖాయమంటున్న రాజకీయ విశ్లేషకులు**

**సూర్య సారంగాపూర్**

సారంగాపూర్ మండలం అర్పపల్లి లో సర్పంచ్ అభ్యర్థి ఎండబెట్ల ప్రసాద్‌కి రోజు రోజుకి ఆదరణ పెరుగుతుందని గ్రామంలో జోరుగా చర్చ జరుగుతుంది.ఎల్లవేళలా గ్రామాన్ని అంటిపెట్టుకుని ఉంటూ ప్రజా సేవను తన బాధ్యతగా భావించి అందరి మన్ననలు పొందుతున్న ఎండబెట్ల ప్రసాద్ గెలుపు ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అర్పపల్లి సర్పంచ్ స్థానం ఎస్సీ జనరల్ కు కేటాయించగా గ్రామ ప్రజల్లో నిత్యం కలివిడిగా ఉండి ప్రైవేటు మెడికల్ ప్రాక్టీషనర్ గా కొనసాగుతున్న ప్రసాద్ సర్పంచ్ గా బరిలో నిలిచాడు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాపత్రయపడుతున్న యువ నాయకుడు ప్రసాద్ పట్ల గ్రామస్తులు మొగ్గు చూపుతున్నట్లు గ్రామంలో చర్చ జరుగుతుంది.ప్రసాద్‌కి కత్తెర గుర్తు కేటాయించగా ఓటర్లు కత్తెర గుర్తు వైపే ఓటర్లు ఆకర్షితులవుతు న్నారు. నిరంతరం గ్రామ అభివృద్దే ధ్యేయంగా పరితపించే ప్రసాద్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉండగా ఓటర్లు ఎండబెట్ల ప్రసాద్‌కి ప్రచారంలో బ్రహ్మ రథం పలుకుతున్నారు. గ్రామంలో అన్ని కుల సంఘాలకు భవన నిర్మాణాలు ఏర్పట అయ్యేవిధంగా, అంబేద్కర్



విగ్రహం నుండి గ్రామపంచాయతీ వరకు, హనుమాన్ టెంపుల్ నుండి బతుకమ్మ కుంట వరకు సిసి రోడ్ల నిర్మాణంతో పాటు డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు, హనుమాన్ గుడి పునర్నిర్మాణం, మసీదుల మరమ్మతులు, గ్రామంలోని చర్చిల మరమ్మత్తులకు కృషి చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సామాన్య మానవునికి అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటానని వివరిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటూ ప్రచారంలో దూసుకుపోతున్నాడు. గ్రామంలో ఎండబెట్ల ప్రసాదుకు రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ చూస్తే సర్పంచ్‌గా గెలవడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ముంజంపల్లి గ్రామ అభివృద్దే నా కర్తవ్యం

**సూర్య ఎండపల్లి**

మండలంలోని ముంజంపల్లి గ్రామంలో మందంపల్లి శ్రీనివాస్ గెలుపు దాదాపు ఖాయమైనట్లు గ్రామస్తులు అంటున్నారని అన్నారు. ప్రచారంలో ఆయన రాకెట్ లా దూసుకు వెళుతూన్నారు అని అన్నారు. గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతాడని ,మందంపల్లి శ్రీనివాస్ వైపు గ్రామస్తులు మొగ్గు చూపడం విశేషం. ప్రజలంతా కలిసికట్టుగా ఆయన తరుపున ప్రచారం చేయడం మరో విశేషం. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన తర్వాత గ్రామాన్ని ఆదర్శవంతంగా చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో యువత, మహిళల అభివృద్ధికి ప్రత్యేక ప్రోత్సాహం కల్పిస్తానని, అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించేలా కృషి చేస్తానని, కింది పనులను గ్రామంలో చేసి హామీలు నేర వేరుస్తానని అన్నారు,బోటి గడ్డకు రోడ్డు నిర్మానం, వెంకటేశ్వర స్వామి టెంపుల్‌కు గెలిచిన వారంలో రెండు లక్షలు ఒక వెయ్యి 200116 అలాగే పోచమ్మ గుడికి నిర్మాణ పనులు రేకులతో బస్టాండ్ నిర్మాణం గ్రామంలో పాప జన్మిస్తే 5000 రూపాయలు జమ చేయబడును, గ్రామంలో మరణించిన వారికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయబడును,ఎల్లమ్మ గుడి నుంచి వెళ్ళే వరకు



రోడ్డు ఎస్సీ కాలనీ వరకు సింగిల్ ఫేస్ కరెంట్ లైన్ బుగ్గలు ఏర్పాటు, ఎల్లమ్మ గుడి నుంచి పోచమ్మ గుడి వరకు సింగిల్ ఫేస్ విలేజ్లో సీసీ రోడ్స్ చివరి ప్రతి ఇంటి వరకు కరెంటు సింగిల్ ఫేస్ బల్బ్,మన ఊరికి ప్రధాన సమస్య వేసంగి పంట కొత్త కాలువకు పంటలు కట్టకింద పంటలకు నీరు రావడం చాలా కష్టం ఉన్నది ఈ విషయంలో నా వంతుగా దీని ఎక్కడి దాక అంటే అక్కడి దాక తీసుకెళ్లి పరిష్కరించడానికి ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేస్తాను సాధించేవరకు ఊరుకోను అని సర్పంచ్ గా వచ్చిన జీతం రెండు సంవత్సరాలు మన గ్రామానికి అభివృద్ధికి ఖర్చు చేస్తాను, అని ప్రజలందరికీ అందు బాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

# ప్రజల ఆశీస్సులే మాకు కొండంత అండ

**- ఆదరించి గెలిపించండి - గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా...**

**- మ్యాడంపల్లి సర్పంచ్ అభ్యర్థి గాతం అంజయ్య**

**సూర్య మల్యాల**




ప్రజల ఆశీస్సులే తనకు కొండంత అండ అని మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గాతం అంజయ్య అన్నారు.స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన గడపగడపకు వెళ్లి మీ అమూల్యమైన ఓటును బ్యాటు గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచ్ గా గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసుకుంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. మీరంతా ఆశీర్వదించి తనను సర్పంచ్‌గా గెలిపించిన వెంటనే గ్రామంలో వాడ వాడ వీధి దీపాలు డ్రైనేజీలు పరిశుభ్రంగా అనేక సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు.గ్రామంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు పింఛన్లు రేషన్ కార్డులు అందేలాగా కృషి చేస్తానని హామీ ఇస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బ్యాటు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామంలోని మహిళలు యువకులు వృద్ధులు గ్రామంలోని అన్ని కుల సంఘాల పెద్దల సహకారంతో సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దానాని హామీ ఇచ్చారు.

# జిల్లాలో మొదటి విడత సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతం

**- రెండవ విడత నిర్వహణకు ఏర్పాట్లు - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**



మొదటి విడత సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. గురువారం జిల్లాలో మొదటి విడత ఎన్నికలు జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను ఎస్పీ సందర్శించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియో గించుకున్నారని తెలిపారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెట్రోలింగ్ వాహనాలు ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం పర్యటిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు  సిబ్బందికి ఎస్పీ  భద్రత పరమైన పలు సూచనలు చేశారు. రెండవ విడత ఎన్నికలు జరిగే 14వ తేదీన ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు.



# 89 మంది ఎన్నికల సిబ్బందికి షోకాజ్ నోటీసులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రెండవ సాధారణ ఎన్నికలు మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల విధులు కేటాయించగా 89 మంది ఎన్నికల సిబ్బంది హాజరు కానందున షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఒక ప్రకటన లో తెలిపారు.ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
శుక్రవారం 12 డిసెంబర్ 2025 5

# 21న లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి సునీత కుంచాల**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 21న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి సునీత కుంచాల సూచించారు.తొలుత ఈ నెల 13న నిర్వహిం చాల్సిన లోక్ అదాలత్‌ను పంచాయతీ ఎన్నికల దృష్ట్యా 21కి మార్చినట్లు ఆమె తెలిపారు.ఈ లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు,క్రిమినల్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు,మోటార్ వెహికిల్స్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ కేసులు మరియు కుటుంబ తగాదాలతో సహా అనేక రకాల కేసులను సామరస్య పూర్వకంగా పరిష్కరించు కునే అవకాశం కల్పించారు. కక్షిదారులు ఈ ఉచిత న్యాయ పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకుని,కోర్టు వెలుపల తమ కేసులను రాజీ పద్ధతిలో పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి కోరారు.ఈ ప్రక్రియ ద్వారా ఒకసారి రాజీ చేసుకున్న కేసులపై అపీల్,రివిజన్ వంటివి ఉండవని,తద్వారా సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరిగే అవసరం తప్పుతుందని, మానసిక ప్రశాంతత లభిస్తుందని వివరించారు. కాగా,ఈ లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందని సంస్థ కార్యదర్శి వి.భవాని తెలిపారు. కోర్టు పరిధిలో లేని ఫిర్యాదుదారులు సైతం ఈ లోక్ అదాలత్‌లో తమ కేసులను పరిష్కరించు కోవచ్చని,దీని కోసం వారు నేరుగా హాజరు కానవసరం లేకుండా వాట్సాప్ కాల్ ద్వారా తమ అంగీకారాన్ని తెలియజేసి కేసులను ముగించుకునే సౌలభ్యాన్ని కల్పించినట్లు పేర్కొన్నారు. తమ కేసు రాజీ పడదగినదా కాదా అనే సమాచారం కోసం,అలాగే న్యాయవాదిని పెట్టుకునే స్తోమత లేనివారు అర్హత ఉంటే కోర్టు తరపున ఉచిత న్యాయ సహాయం పొందడానికి న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాలని న్యాయమూర్తులు ప్రజలను కోరారు.అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల జాతీయ లోక్ అదాలత్‌కు సంబంధించిన పోస్టర్లను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ భవాణి,జిల్లా అదనపు మరియు పోక్సో న్యాయ మూర్తి శ్రీమతి కుంచం స్వప్న రాణి,జూనియర్ సివిల్ జడ్జి మంజులతో కలిసి ఆవిష్కరించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిపై పెరుగుతున్న నమ్మకం

**- లాప్రోస్కోపీతో క్లిష్టమైన సర్జరీలు పూర్తి**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రభుత్వ ఆసుపత్రి అంటే పేదవాడికి చివరి ఆశ్రయం కాదు, ఉత్తమ వైద్యం లభించే కేంద్రం అని నిరూపిస్తున్నారు పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రి వైద్యులు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో ఉన్న అపనమ్మకాన్ని చెరిపివేస్తున్నారు. ఒకప్పుడు పెద్ద కోతలతో గంటల తరబడి జరిగే అత్యంత క్లిష్టమైన సర్జరీలు ఇప్పుడు అత్యాధునిక లాప్రోస్కోపీ పద్ధతుల ద్వారా జిల్లా ఆసుపత్రిలో విజయవంతంగా పూర్తి చేస్తున్నారు. తురకల మద్దికుంట గ్రామానికి చెందిన మహిళ తీవ్రమైన కడుపు నొప్పితో ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రికి రాగ పరీక్షించిన డాక్టర్ సాయి ప్రసాద్ అపెండిక్స్ అని తేల్చి గురువారం లాప్రోస్కోపీ ద్వారా సర్జరీని విజయవంతం చేశారు. కూనారం గ్రామానికి చెందిన యువకుడు తీవ్రమైన కడుపు నొప్పితో ఆసుపత్రిలో అడ్మిట్ కాగా పరీక్షించిన వైద్యులు గ్లాడ్ బ్లాడర్ లో రాళ్లు ఉన్నాయని గుర్తించి లాప్రోస్కోపీ ద్వారా ఆ రాళ్లను తొలగించారు. లాప్రోస్కోపిక్ టెక్నాలజీ అందుబాటులోకి రావడం వైద్యరంగంలో ఒక మైలురాయి అని ఇది రోగికి తక్కువ ఒత్తిడిని కలిగించి, మెరుగైన జీవితాన్ని అందిస్తోందనీ ఎన్నో రకాల సర్జరీలను లాప్రోస్కోపీ ద్వారా పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా పూర్తి చేస్తున్నారని ప్రజలందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ కోరారు.అనంతరం సర్జరీలను విజయవంతం చేసిన డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ విష్ణు చంద్రిక, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రామం, డాక్టర్ స్వాతి, రేడియాలజీ వైద్యులు డాక్టర్ సుప్రియ, డాక్టర్ సంధ్యారాణి లను సూపరింటెండెంట్ శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.



# మడేలేశ్వర ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన మనాలి ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**



పట్టణంలోని పవర్ హౌస్ కాలనీ లో రజక కులస్తుల కులదైవం మడేలేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను గురువారం రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ పునర్నిర్మాణ పనులకు సంబంధించిన శంకుస్థాపన, భూమిపూజ కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. అనంతరం మనాలి ఠాకూర్ మాట్లాడుతూ రజక కులస్తుల కులదైవం, శివ సంప్రదాయానికి సంబంధించిన మడేలేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఇక్కడి రజక సంఘం ప్రతినిధులు మనాలి ఠాకూర్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం గోదావరిఖని పట్టణంలోని 33వ డివిజన్ లో మనాలి ఠాకూర్ పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని ప్రజలను, సింగరేణి కార్మికులను, మహిళలను కలిశారు. డివిజన్ ఇంకా నెలకొని ఉన్న సమస్యలపై ఆరా తీశారు. 33వ డివిజన్ కు సంబంధించిన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకువెళ్లి త్వరగా ఆ సమస్యలు పరిష్కా రమయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రామగుండం నియోజ కవర్గ ప్రజల అభ్యున్నతి, అన్ని డివిజన్ ల, గ్రామాల అభివృద్ధి కి రాజ్ ఠాకూర్ పర్యవేక్షణలో సేవలు నిరంతరం కొనసాగుతాయని భరోసా ఇచ్చారు.

# గౌడ సహకార సంఘం అధ్యక్షుడుగా సురేష్ గౌడ్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి గౌడ పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా భూషణవేన సురేష్ గౌడ్ ను సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడుగా తిర్రి సుధాకర్ గౌడ్, డైరెక్టర్లుగా రేగుంట రమేష్, భూషణవేన రాజయ్య, తిర్రి రఘు, బబ్బిలి శంకరయ్య, కాయల శ్రీనివాస్, కెక్కెర్ల రవి, రేగుంట సురేష్ గౌడ్, భూషణవేన వేణు, రేగుంట ప్రభాకర్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన వారిని సంఘం సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్య క్రమంలో పలువురు సంఘం సభ్యులు పాల్గొన్నారు. కాగా తమ ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు అధ్యక్షుడు సురేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతం చేయడానికి, సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల అభివృద్ధి

**-పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**

**సూర్య - పెద్దపల్లి రూరల్**



స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు అన్నారు. మండలంలోని అందుగులపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గుర్రపు అంజయ్య సర్పంచ్ అభ్యర్థికి మద్దతుగా గురువారం ఉదయం ప్రచారం నిర్వహించి సర్పంచ్ అభ్యర్థి బ్యాలెట్ నమూనాలతో ఇంటింటికి తిరుగుతూ ఓటు వేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తలారి సాగర్ కార్యకర్తలు మరియు పలు గ్రామాల ప్రజలు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ 2 ఓసీపీ 3లో నూతన మోటార్ గ్రేడర్‌ల ప్రారంభం

**- జీఎం బండి వెంకటయ్య ప్రారంభం**

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (SCCL) ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించేందుకు చేపట్టిన ఆధునీకీకరణ కార్యక్రమంలో భాగంగా, ఆర్జీ-2 ఏరియాలోని ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ -3 (OCP-3) లో తాజాగా కొనుగోలు చేసిన రెండు అత్యాధునిక బీఈఎంఎల్ (BEML) మోటార్ గ్రేడర్లను గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఒక్కో యంత్రాన్ని రూ. 3 కోట్ల వ్యయంతో సంస్థ కొనుగోలు చేసింది .ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ఈ మోటార్ గ్రేడర్ లను ప్రారంభించి మాట్లాడుతూ, సింగరేణి ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో ఈ యంత్రాలు కీలక పాత్ర పోషించనున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఉత్పత్తి లక్ష్యాల సాధనలో ఈ కొత్త గ్రేడర్లు కీలక పాత్ర పోషిస్తాయి. యంత్రాలను ఆపరేషన్ మాన్యువల్ ప్రకారం, భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ నడపాలి. ఈ యంత్రాల వినియోగం సంస్థకు మరింత లాభదాయకతను తీసుకురావాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో సేఫ్టీ జనరల్ మేనేజర్ సృజన్, ఎస్.ఓ. టు జీఎం రాములు, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్, మేనేజర్ భరత్, బీఈఎంఎల్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జి.ఎస్. శర్మ, బేస్ వర్క్‌షాప్ హెచ్ఓడీ రాజశేఖర్, షావల్ సెక్షన్ హెచ్ఓడీ నాగేశ్వరరావు, డోజర్ సెక్షన్ సీనియర్ ఇంజనీర్ శివకోటయ్య, సీనియర్ ఫోర్‌మెన్ అక్రమ్, బీఈఎంఎల్ స్టాఫ్ సభ్యులు నాగార్జున, సునీల్ ఆనంద్, కార్తికేయన్ తదితరులు పాల్గొన్నారు.

# సుడా చైర్మన్ ను కలిసిన మైనార్టీ సెల్ నాయకులు

**సూర్య కరీంనగర్ టౌన్**



కొత్తపల్లి పట్టణంలోని మైనార్టీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ, పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు వికార్ అహ్మద్ ఖాన్, సర్దార్ ఆలం కలిసి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు కొత్తపల్లి పట్టణ కబరస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణం, జామా మసీద్ మరమ్మతులు, అలాగే కబరస్తాన్,ఈద్గా వద్ద హైమాస్ లైట్ల ఏర్పాటుకు సంబంధించిన వినతిపత్రాన్ని చైర్మన్‌కు సమర్పించారు. ప్రజల సౌకర్యం దృష్ట్యా ఈ అభివృద్ధి పనులు అత్యవసరమని నాయకులు కోరుకున్నారు.

# సేవకులే నాయకులు అవుతారు

**-టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి**

**08 సూర్య కరీంనగర్**



తెలంగాణ ఎన్జీవోల సంఘానికి అనుబంధంగా ఉన్న సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా అకుల జీవన్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో సంఘ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి సత్యనారాయణ, సహాయ కార్యదర్శులు పోరండ్ల రాకేష్, కల్వకుంట్ల జగదీశ్‌లను టీఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ సందర్భంగా దారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, "సేవకులే నాయకులు అవుతారు. బాధ్యత తీసుకుని పనిచేసిన వారే నిజమైన నాయకులు" అని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భూపరిమాణం, పత్రాల సంరక్షణ, భూ సేవలు వంటి కీలక రంగాల్లో పనిచేస్తున్న ఈ విభాగం ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తోందన్నారు. సమస్యల పరిష్కారం, ఉద్యోగుల సంక్షేమం, సేవల ప్రమాణాల పెంపుకు కొత్త నాయకత్వం బలంగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఎన్నికల ప్రక్రియ విజయవంతం కావడానికి సహకరించిన రాష్ట్ర ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, కార్యదర్శి ముజీబ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా ఎన్జీవోల నాయకులు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# బొమ్మ వెంకన్నచేసిన సేవలు మరువరానివి

**- తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్**

**సూర్య కరీంనగర్**

మున్నూరు కాపు ముద్దుబిడ్డ, మాజీ శాసనసభ సభ్యులు స్వర్గీయ బొమ్మ వెంకటేశ్వర్ జయంతి సందర్భంగా బొమ్మకల్ లోని మున్నూరు కాపు వసతి గృహంలో స్వర్గీయ బొమ్మ వెంకటేశ్వర్ విగ్రహానికి తెలంగాణ మున్నూరు కాపు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ పుల మాలవేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరుకాపులను ఒక తాటిపైకి తీసుకువచ్చిన ఘనత బొమ్మ వెంకన్నకి దక్కుతుందని, మున్నూరు కాపులు అందరూ రాజకీయంగా



ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందేందుకు బొమ్మ వెంకన్న సేవలు మరువరావని అన్నారు. వారి ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. మున్నూరు కాపుల పేదల పెన్నిధి బొమ్మ వెంకన్న అని ప్రజా ప్రతినిధిగా ఎన్నో సంవత్సరాలు రాజకీయ జీవితంలో ప్రజల మన్నలు పొందారని ప్రజా శ్రేయస్సు కొరకు పాటుపడిన మహా నాయకుడు బొమ్మ వెంకన్నని అని కొని యాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి వసతి గృహం ట్రస్టు చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్ హాస్టల్ ఇన్చార్జ్ ముప్పిడి బాలు ట్రస్ట్ మెంబర్లు మున్నూరు కాపు పెద్దలు కుల బాంధవులు పాల్గొన్నారు.

## చొప్పదండి మండలంలో సర్పంచ్‌లుగా గెలిచిన వారు

**సూర్య చొప్పదండి**

1)కోనేరుపల్లె -కాసు వేణుగోపాల్ రాజు,2)మంగళపల్లె-పెద్దెల్లి శారద, 3)చిట్యాలపెల్లి-బద్దనపల్లి లక్ష్మి,4)సాంబయ్యపల్లె-మాచర్ల రమాదేవి, 5)భూపాలపట్నం-మడిపల్లె సంజీవ్,6)చాకుంట -పురం మాదవి, 7)గుమ్లాపూర్-లింగాల ఆనంద్,8)కొలిమికుంట-చొక్కల తిరుపతి, 9)రెవెల్లె-బందారపు అజయ్,10)రుక్మాపూర్-కర్రె ప్రేమలత, 11)రాగంపేట -మామిడి రాజేశం, 12)వెదురుగట్ట-పెంచాల శ్రీనివాస్, 13)కాట్నపెల్లి-గన్ను శ్రీనివాస్ రెడ్డి గెలుపొందారు. ఆర్నకొండ ఓట్ల లెక్కింపు రాత్రి 9 గంటల వరకు కూడా ఇంకా పూర్తి కాకపోవడంతో అది పెండింగ్ లో ఉంది. మొత్తం 16 గ్రామ పంచాయతీలు ఉండగా దేశాయిపేట, పెద్ద కుర్మపల్లె గ్రామాల పాలకవర్గాలు ఏకగ్రీవం అయ్యాయి.

## గంగాధర మండలం నూతనంగా ఎన్నికయినా గ్రామపంచాయతీల సర్పంచులు



**సూర్య గంగాధర**

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గ్రామపంచాయతీల ఎన్నికల నేపథ్యం లో గురువారం జరిగిన ఎన్నికలలో గంగాధర మండలంలోని 33 గ్రామాల లో గెలిచిన సర్పంచులు 1) హిమ్మత్ నగర్-బీర్ల ఆనందం 2) మల్లాపూర్-కొలెపాక కవిత 3) చర్లపల్లి (ఆర్) ఎట్టెపు కనుకయ్య 4) కాసారం-వేముల జ్యోతి 5) కోట్ల నర్సింహులపల్లి-రాచమల్ల రవి 6) గోపాల్ రావుపల్లి-గుండెల్లి పద్మ 7) కురిక్యాల-కడారి రేణుక 8) రంగారావుపల్లి-దాసరి శంకరయ్య 9)చర్లపల్లి (ఎన్)-ఎడపెల్లి విజయ 10) వెంకటాయపల్లి-గంకిడి సంధ్య 11) సర్వారెడ్డిపల్లి-కర్బూజ తిరుపతి 12) కొండాయపల్లి-వినయ్ సాగర్ 13) చిన్నఆచంపల్లి-గుడి రజిని 14) తాడిజెర్రి-రామిడి రాజిరెడ్డి 15) ఇస్లాంపూర్-బారాజు ప్రభాకర్ రెడ్డి 16) కాచిరెడ్డిపల్లి-కోల మమతరాణి 17) ఒద్యారం-చోడబోయిన ఉమ 18) ఉప్పరమల్యాల-ముద్దం నగేశ్ 19) లక్ష్మిదేవిపల్లి-బాసవేణి శ్రీనివాస్ 20) మధురానగర్-వేముల భాస్కర్ 21) నాగిరెడ్డిపూర్-గునుకొ ండ యశోద 22) కొండన్న పల్లి-రేండ్ల శ్రీనివాస్ 23) గర్శకుర్తి-చిందం ఆంజనేయులు 24) లింగం పల్లి-ఈటవేణి శ్రీనివాస్ 25) వెంకంపల్లి-గుండవేణి లావణ్య 26) మంగ పేట-లింగాల లింగయ్య 27) నారాయణ పూర్-బాబ లక్ష్మి 28) బూర్గు పల్లి-దూలం కళ్యాణ్ 29) పెద్ద ఆచంపల్లి ఆరె తేజశ్రీ 30) గట్టుభూ త్కూర్-మల్యాపూర్ రాజేశ్వరి 31) ముప్పినర్సయ్యపల్లి సర్పంచ్‌గా చిలు ముల సుధాకర్ 32) ర్యాలపల్లి అనసూర్య,33)గంగాధర-పడాల భాగ్యలక్ష్మి.

## తొలిదశలో సత్తా చాటిన బీజేపీ బలపర్చిన అభ్యర్థులు

**- రెండో, మూడో దశ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం**
**- కరీంనగర్ పార్లమెంట్ బీజేపీ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు**

**సూర్య కరీంనగర్**

తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపర్చిన అభ్యర్థులు సత్తా చాటారని ఆ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు తెలిపారు. తొలి దశ ఎన్నికల్లోనే 30

## శాతవాహనలో దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ వ్యాయమ క్రీడల సెలక్షన్స్

**- వ్యాయామ క్రీడలు ఆరోగ్యానికి బేష్- ఉపకులపతి ఉమేశ్**

**సూర్య కరీంనగర్**



శాతవాహన విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో సౌత్ జోన్ అంతర విశ్వవి ద్యాలయ వ్యాయామ క్రీడల ఎంపికలు జరిగాయి. ఈ పోటీలు రాజీవ్ గాంధీ ఆరోగ్య విశ్వవిద్యాలయం బెంగళూరులో జరగనున్నాయి. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడు తూ వ్యాయామ క్రీడల వల్ల శారీరక దృఢత్వం పెరుగుతుందని, ఎముకల లో బలం పెరుగుతుందని కండరాలు పటిష్టమవుతాయని, గుండె పనితీరు కూడా మెరుగవుతుందని దీనితో విద్యార్థుల ఆత్మ ధైర్యం పెరుగు తుందని దీనివల్ల మానసిక స్థితి పెరుగుతుందని ధ్రుడ నిశ్చయం, అంకిత భావం, క్రమశిక్షణ, సమస్య పరిష్కార గుణం అలవాడతాయని విద్యార్థులు శారీరక, క్రీడా నైపుణ్యాలు పెంచుకొని విజయంతో బహుమతులు గెల్చు కొవచ్చని తెలిపారు. ఆటలన్నింటిలోనూ వ్యాయామ క్రీడలు ఎంతో ముఖ్య మైనవని తెలిపారు. ఈ సెలక్షన్ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పరిధిలోని బాలురు బాలికలకు వ్యాయామ క్రీడలైన 100 మీటర్ల, 200 మీటర్ల, 400 మీటర్ల, 800 మీటర్ల, 1600 మీటర్ల, ఐదు కిలోమీటర్లు, పది కిలోమీటర్ల పరుగులు, జావలిన్ త్రో డిస్కస్ త్రో, లాంగ్ జంప్, షాట్ పుట్ మొదలైన ఎంపికలు జరిగాయి. ఇందులో స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ నజీముద్దీన్ మున వర్, విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డా. మనోజ్ కుమార్, పిడి విజయ కుమార్, వివిధ కళాశాలల వ్యాయామ అధికారులు దినేష్, పర్వీన్, కోచ్ లు అరవింద్, జిలాని వివిధ కళాశాలల వ్యాయామ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంపై ప్రజలు ప్రేమ కురిపించారు

**- సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టారు**
**- గ్రామాల అభివృద్ధి మీద కొత్త పాలకవర్గం దృష్టి పెట్టాలి**
**- సుడా తరపున అభివృద్ధి పనులు చేపడుతా..అభివృద్ధికి సహకరిస్తా**
**- సుడా ఛైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి..**

**సూర్య కరీంనగర్**



రెండేళ్ల రేవంత్ రెడ్డి సర్కారుపై గ్రామీణ ప్రజలు ప్రేమ కురిపించారని, కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకంతో సర్పంచ్ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించారని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.. కొత్త పాలకవర్గం గ్రామాల్లో అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు.. కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాల్లో కొత్తగా గెలిచిన సర్పంచులు, వార్డు మెంబర్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కొత్త పాలకవర్గాల అభిప్రాయాల మేరకు సుడా తరపున అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. గ్రామాల్లో రోడ్లు, వీధిలైట్లు, డ్రైనేజీలు, గ్రీనరీ, ప్రభుత్వ పాఠశాలల అభివృ ద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు. త్వరలోనే వివిధ గ్రామాల్లో పర్యటించి కొత్త పాలకవర్గం ఇచ్చే ప్రతిపాదనలు స్వీకరించి నిధులు కేటాయిస్తామని తెలి పారు.. మంత్రుల సహకారంతో పాటు సుడా నిధులతో కొత్తపల్లి, కరీం నగర్ మండలాల్లోని గ్రామాలను అభివృద్ధి చేస్తానని తెలిపారు.

## ముత్తారంలో ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్

**- 82.75శాతం ఓటింగ్ నమోదు**

**సూర్య ముత్తారం**

ముత్తారంలో ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్. ముత్తారం మండలంలోని 15 గ్రామ పంచాయతీల ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా జరిగింది. ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా, మధ్యాహ్నం 1గంటకు ముగిసింది. మండలంలో మొత్తం 82.75 శాతం పోలింగ్ నమోదయ్యిం దని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. మండలంలో 23,197 ఓటర్లు ఉండగా, ఇందులో 11,328 మంది పురుషులు, 11,868 మంది మహిళ లు. మొత్తం 19,195 ఓట్లు పోల్ అయ్యాయి. పోల్ అయిన ఓట్లలో 9,445 మంది పురుషులు, 9,750 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అధికారులు తెలిపారు. ఇందులో గ్రామాల వారిగా అడవీ శ్రీరాంపూర్‌లో 2538, దరియాపూర్‌లో 338, హరిపురంలో 520, ఇప్పలపల్లిలో 620, జిల్లెల్లపల్లిలో 463, కేశనపల్లిలో 1865, ఖమ్మంపల్లిలో 1932, లక్కారంలో 1384, మచ్చుపేటలో 1109, ముత్తారంలో 2901, మైదంబండలో 1178, ఓడేడులో 1848, పారుపల్లిలో 1063, పోతారం లో 774, సీతంపేటలో 662 మంది తమ ఓటు హక్కు వినియోగించుకు న్నారని వివరించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ముత్తారం ఎస్ఐ ఎన్.రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు కల్పించారు.

## దుబాయిలో అపస్మారక స్థితిలో జగిత్యాల జిల్లా ప్రవాసీ కార్మికుడు

**-కోమా పేషెంట్‌ను భారత్‌కు తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభం**
**-పేషేంట్ హైదరాబాద్ కు చేరుకున్న వెంటనే నిమ్స్‌లో వైద్యం అందించనున్నట్లు డా. జి. చిన్నారెడ్డి హామీ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలం పొలాసకు చెందిన ప్రవాసీ కార్మికుడు ఆరెల్లి గంగ రాజం (64) దుబాయిలో అకస్మాత్తుగా గుండె సంబంధిత సమస్యతో అపస్మా రక స్థితిలోకి వెళ్లి, నవంబర్ 12 నుండి దుబాయి అల్-గెసిస్‌లోని ఆస్టర్ హాస్పిటల్‌లో కోమాలో చికిత్స పొందుతున్నారు. గంగరాజం భార్య రాజవ్వ ఇటీవల హైదరాబాద్ బేగం పేట ప్రజా భవన్‌లో నిర్వహించిన 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' కార్యక్రమం లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట, తన భర్తను ఇండియాకు తరలించాలనే అభ్యర్థనను సమర్పించారు. వెంటనే స్పందించిన రాష్ట్ర ప్రభుత్వ జిఏడి ఎన్నారై విభాగం, దుబాయిలోని ఇండియన్ కాన్సులేట్ తో సంప్రదింపులు ప్రారంభించింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి మార్గని ర్దేశం చేశారు. పేషెంట్ కుటుంబ సభ్యులను సీఎం ప్రజావాణి ఇంచార్జి, తెలంగాణ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డా. జి. చిన్నారెడ్డి వద్దకు తీసికె ళ్లారు. పేషంట్ దుబాయి నుండి హైదరాబాద్‌కు చేరుకున్న వెంటనే నిమ్స్ హాస్పిటల్‌లో అత్యవసర వైద్యం అందించేందుకు జి. చిన్నారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. పేషెంట్ కుమారుడు జలంధర్, ప్రస్తుతం దుబాయిలోనే ఉండి చికిత్సను పర్యవేక్షిస్తున్నారు. దుబాయి లోని తెలంగాణ సామాజిక సేవకులు రవి డేవిడ్, భారత దౌత్య కార్యాలయం, కంపెనీ యాజమాన్యం, ఆస్పత్రితో సమన్వయం చేస్తున్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొన్నం

**సూర్య కరీంనగర్**

ఇటీవల మరణించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎంఏ సమద్ నవాబ్ కుటుంబ సభ్యులను మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఓదారుస్తూ గౌరవ నివాళులు అర్పించారు. కాంగ్రెస్కు నిబద్ధతతో సేవలందించిన సమధ్ నవాబ్ మృతి పార్టీకి పెద్ద లోటు అని మంత్రి తెలిపారు. మైనారిటీల సంక్షేమం, విద్య%-%ఉద్యోగ అవకాశాల కోసం ఆయన చేసిన కృషిని స్మరించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజన్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్ తదితర నేతలు పాల్గొన్నారు.



# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేసినప్పుడే అభివృద్ధి సాధ్యం

## - ఎమ్మెల్యే సంజయ్ కుమార్

## - వంతెనల నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎంపీకి వినతి

**సూర్య జగిత్యాల**

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జగిత్యాల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వినతిపత్రాన్ని అందజేశారు. గురువారం జిల్లా దిశ సమావేశానికి వచ్చిన ఎంపీ అరవింద్ కు ఎమ్మెల్యే మొక్కను అందించి స్వాగతం పలికారు. జాతీయ రహదారి 563 జగిత్యాల గ్రామీణ మండలంలోని అంతర్గాం గ్రామం, అర్బన్ మండలం అంబారిపేట గ్రామాల గుండా వెళుతున్నందున ఎస్ ఆర్ ఎస్ పి కాలువ ఈ రహదారికి సమీపంలోనే ఉండడం వల్ల. వాహనాలతో చాలా రద్దీగా ఉండే రహదారిపై ప్రమాదాలను నివారించడానికి, దిగువ నుండి అండర్‌పాస్‌లతో ఫ్లైఓవర్‌లను నిర్మించడం కోసం కృషి చేయాలని కోరారు. జగిత్యాల్ మండలం లోని అనంతారం గ్రామంలో NH-63 లో ఒక లో లెవల్ వంతెన ఇది ప్రతి వర్షాకాలంలో మునిగిపోతుండ వల్ల రోజుల



తరబడి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తుంది, అనంతారం గ్రామంలో హై లెవల్ వంతెనను చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు.. ఆర్టికల్ 275 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతిపాదనలు పంపబడ్డాయి అని తెలిపారు. NH-61లో జగిత్యాల నుండి నిర్మల్‌కు ట్రాఫిక్ చాలా ఎక్కువగా ఉంది, జగిత్యాల చల్గల్ నుండి సింగరావుపేట, ఇటిక్యాల వద్ద ఉన్నలో లెవల్ వంతెనల కారణంగా వర్షాకాలంలో ట్రాఫిక్ ఎల్లప్పుడూ అంతరాయం కలిగిస్తుంది. అందువల్ల, పైన పేర్కొన్న గ్రామాల వద్ద హై లెవల్ వంతెనల కోసం నిధులు కేటాయించాలని కోరారు. జగన్నాథపూర్ గోదావరి నది ఒడ్డున పూర్తి గిరిజన గ్రామ ప్రజలు తమ ప్రతి అవసరం మండల ప్రధాన కార్యాలయానికి చేరుకోవడానికి వారికి సౌకర్యాన్ని కల్పించడానికి, బోర్నపల్లి నుండి జగన్నాథపూర్ వెళ్లే రహదారిలో రూ. 16.20 కోట్ల అంచనా వ్యయంతో హైలెవల్ వంతెనను ప్రతిపాదించారు. ఈ వంతెన గ్రామస్తులకు బోర్నపల్లి ద్వారా రాయికల్ కేంద్రానికి ప్రత్యక్ష రవాణా సౌకర్యాన్ని అందిస్తుంది, ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది అని నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన ఎంపీ అరవింద్ తాను కేంద్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ నీ , బోర్నపల్లి వంతెన నిర్మాణానికి కేంద్ర గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి దుర్గా దాస్ లను కలిసినట్లు ఎంపీ తెలిపినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంపీ అరవెందుకు జగిత్యాల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అన్నారు.

# సారంగాపూర్‌లో చేకూట అరుణ శేఖర్‌కు పెరుగుతున్న ఆదరణ

## - అంత్యక్రియల ఖర్చులకు రూ 5000, ఆడపిల్ల జన్మిస్తే రూ 5000 ఇస్తానని హామీ

## - బ్యాట్ గుర్తువైపు ఆకర్షితులవుతున్న ఓటర్లు - గెలుపు ఖాయం అంటున్న రాజకీయ విశ్లేషకులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సారంగాపూర్ మండల కేంద్రంలో చెకుట అరుణ శేఖర్ యాదవ్‌కు రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని చర్చ గ్రామంలో జోరుగా సాగుతుంది. ఎల్లవేళలా గ్రామాన్ని అంటిపెట్టుకొని ఉంటూ ప్రజాసేవను తన బాధ్యతగా భావించి అందరి మన్ననలు పొందుతున్న చేకూట అరుణ శేఖర్ గెలుపు ఖాయమని గ్రామంలో జోరుగా చర్చ కొనసాగుతుంది. సారంగాపూర్ గ్రామ సర్పంచ్ స్థానం జనరల్ మహిళకు కేటాయించగా బీసీ సామాజిక వర్గానికి చెందిన చేకూట అరుణ శేఖర్ సర్పంచ్ పదవికి పోటీ పడుతున్నారు. ప్రస్తుతం 42% రిజర్వేషన్లపై ఆందోళన కొనసాగుతున్న నేపథ్యంలో బీసీ ఓటర్లు ముఖ్యంగా యువత అరుణ శేఖర్ ను గెలిపించుకోవడం కోసం స్వచ్ఛందంగా తరలివస్తున్నట్లు గ్రామంలో ప్రచారం జరుగుతుంది. గ్రామానికి సేవ చేయాలనే లక్ష్యం



తో సర్పంచ్‌గా గెలుపొందిన తర్వాత గ్రామ పంచాయతీ నిధులతో సంబంధం లేకుండా గ్రామంలో ఆడపిల్ల జన్మిస్తే వారి పేరు మీద ఐదు వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ అలాగే గ్రామంలో ఎవరైనా మరణించిన కుటుంబాలకు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయలు, 25 కిలోల బియ్యం సొంత ఖర్చులతో ఇస్తానని చెప్పుతూ చేస్తున్న ప్రచారానికి ఓటర్లు ఆకర్షితులవుతున్నారు. మండల కేంద్రంలోని సారంగాపూర్ గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతా అనే సంకల్పంతో బరిలో నిలిచిన చేకుట అరుణ శేఖర్‌కు వాడ వాడల జనం నీరాజనం పలుకుతున్నారు. గ్రామంలోని మౌలిక వసతులు కల్పనకు కృషి చేయడంతో పాటు సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా పనిచేస్తానని వివరిస్తూ ఓటర్లను ఆకర్షిస్తున్న అరుణ శేఖర్ వైపే ఓటర్లు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. చేకూట అరుణకు రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ చూస్తే భారీ గెలుపుతో విజయం సాధిస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఇలా అయితే... ప్రమాదాలు జరగవా...!!??

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని జమ్మి కుంట రోడ్‌లో గల ఎస్ఆర్ హాస్పిటల్ సమీపంలో డివైడర్ల మధ్య రెండు వైపులా అడ్డుగా ఉండే గోడలను ఎవరో కూల్చారు. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు అంటున్నారు. డివైడర్ల మధ్య ఉన్న సందులో అటు ఇటు గోడలు ఉండడం వల్ల రోడ్డు దాటేవారు ఆగి వాహనాలు వస్తున్నాయా చూసి దాటుతారు...ఇలా అడ్డ గోడలు కూల్చి వేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు స్పందించి గోడలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.




# విద్యార్థులకు స్నానానికి వేడి నీరు అందిస్తున్న ప్రిన్సిపల్

## - హర్షిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

**సూర్య మానకొండూరు**



కరీంనగర్ జిల్లాలో మానకొండూరు మండలం దేవంపల్లి గ్రామం సిఓఈ గురుకుల పాఠశాలలో విద్యార్థుల బాధలు చూసి చలించిన ప్రిన్సిపల్ గోలి జగన్నాథం తన సొంత ఖర్చులతో విద్యార్థులకు స్నానానికి అందించాలని సంకల్పం పెట్టుకున్నాడు. గురువారం దేవంపల్లి గురుకుల విద్యార్థులు చలి తీవ్రత పెరగడంతో ప్రిన్సిపల్ గోలి జగన్నాథం చలించి తన సొంత ఖర్చులతో విద్యార్థులకు వేడి నీరును అందించి విద్యార్థులకు బాసటగా నిలిచాడు. చల్లటి నీళ్లలో రోజు విద్యార్థులు స్నానం చేయడం వల్ల అనేక రకమైన వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని ఆలోచించి వాటిని విద్యార్థుల దరి చేరకుండా ఉండాలనే ప్రిన్సిపల్ గోలి జగన్నాథం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రిన్సిపల్ నిర్ణయం చాలా బాగుంది అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రిన్సిపాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండల కేంద్రంలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్, డిస్టిక్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ శ్రీనివాస్ గురువారం మధ్యాహ్నం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఓపి, ఫార్మసీ నిల్వ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మెడికల్



ఆఫీసర్ డాక్టర్ లవ కుమార్, డిపిఓ రవీందర్, సిహెచ్ఓ శ్రీధర్, డా.మౌనిక, ఏఎన్ఎంలు లావణ్య విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు సరస్వతి, స్వప్న, నర్మద, జ్యోతి పాల్గొన్నారు.

# స్కాలర్‌షిప్ టాలెంట్ టెస్ట్-2025కు ఆహ్వానం

**సూర్య కరీంనగర్**



తేజస్ IIT & NEET అకాడమీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించాలనే లక్ష్యంతో 14-12-2025 (ఆదివారం) ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు అకాడమీ ప్రాంగణంలో "Scholarship Talent Test-2025" నిర్వహించనున్నట్టు అకాడమీ చైర్మన్ CH. సతీష్ రావు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ముందస్తుగా Scholarship Test Registration చేసుకోవాలని సూచించారు. ఈ పరీక్షలో మెరిట్ సాధించిన విద్యార్థులకు 10% నుంచి 50% వరకు ట్యూషన్ ఫీజులో రాయితీ అందజేయనున్నట్టు తెలిపారు. గత 15 సంవత్స రాలుగా తేజస్ అకాడమీ ద్వారా 2000కి పైగా డిఫెన్స్ ఉద్యోగాలు సాధించ డమే కాక, రాబోయే విద్యాసంవత్సరాల్లో విద్యార్థులు IIT, NEET ర్యాంకులు సాధించేందుకు "INFINITY LEARN BY SRI CHAITANYA 2026-27" ప్రోగ్రామ్ ప్రారంభిస్తున్నట్టు పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని Scholarship Talent Test-2025లో పాల్గొని మెరుగైన రాయితీలు, మంచి ర్యాంకులు సాధించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో చైర్మన్ CH. SATISH RAO, ప్రిన్సిపల్ G. KISHAN REDDYతో పాటు అధ్యాపక-అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు. వివరాలకు 8106310960, 8106366661, 9849466661నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

# శిశుమందిర్‌లో జిల్లాస్థాయి ఆటల పోటీలు

**సూర్య కరీంనగర్ టౌన్**



శ్రీ సరస్వతీ విద్యా పీఠం ద్వారా నిర్వహింపబడుతున్న శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలోని విద్యార్థులకు జిల్లా స్థాయి ఆటల పోటీలు స్థానిక కరినగర్ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో నిర్వహింపబడినవి. శ్రీ సరస్వతీ విద్యాపీఠం తెలంగాణ ప్రాంత పాలకమండలి సభ్యులు ఎలగందుల సత్యనారాయణ పోటీలను ప్రారంభించారు. కబడ్డీ, షటిల్, చెస్, క్యారమ్, ఖోఖో, వాలీబాల్, పరుగు పందెంలు, లాంగ్ జంప్, హై జంప్, డిస్క్, షార్ట్ పుట్ మొదలగు పోటీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన వారు జోనల్ స్థాయి పోటీలలో పాల్గొనవలసి ఉంటుందని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు. విజేతలకు ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, డాక్టర్ చక్రవర్తుల డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, గోలి పూర్ణ చందర్, కొత్తూరి ముకుందం, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులా దేవి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్థానిక ఎన్నికలపై అవగాహన సదస్సు

**సూర్య, వీణవంక**



స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ఖర్చు నియమ, నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు సునీల్ కుమార్ అన్నారు. వీణవంక కేంద్రంలోని లక్ష్మీ గణపతి ఫంక్షన్ హాల్‌లో అభ్యర్థుల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల విధానం, ఖర్చు, ఎన్నికల నియమావళి తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీధర్, తహశీల్దార్ అనుపమ రావు, ఎస్ఐ ఆవుల తిరుపతి, అభ్యర్థులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

**సూర్య, హుజురాబాద్ రూరల్**



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన పోలంపల్లి సమ్మక్క కుటుంబ సభ్యులను గురువారం మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి సందర్శించి పరామర్శించారు. మృతురాలి కుమారులు మాజీ సర్పంచ్ పోలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘం నాయకులు పోలంపల్లి ఆదర్శం రెడ్డి, కుమార్తె, మాజీ సర్పంచ్ చిన్నక్క, విజయలత, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# లక్ష్మీదేవిపల్లిలో సర్పంచ్ అభ్యర్థి ముత్తునూరి శంకరయ్యకు ఓటర్ల నిరాజనం

## - లేడీ పర్స్ గుర్తు వైపు ఓటర్ల చూపు - గెలుపు ఖాయమంటున్న రాజకీయ విశ్లేషకులు

**సూర్య సారంగాపూర్**

సారంగాపూర్ మండలం లక్ష్మీదేవిపల్లి సర్పంచ్ అభ్యర్థి ముత్తునూరి శంకరయ్యకు ఓటర్లు నిరాజనం పలుకుతున్నారని స్థానికంగా చర్చ కొనసాగుతుంది. ఎల్లవేళలా గ్రామాన్ని అంటిపెట్టుకుని ఉంటూ ప్రజా సేవను తన బాధ్యతగా భావించి అందరి మన్ననలు పొందుతున్న ముత్తునూరి శంకరయ్య గెలుపు ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. లక్ష్మీదేవిపల్లి సర్పంచ్ స్థానం ఎస్సి జనరల్ కు కేటాయించగా గ్రామ ప్రజల్లో నిత్యం కలివిడిగా ఉండే ముత్తునూరి శంకరయ్య సర్పంచ్ గా బరిలో నిలిచాడు. ఆయనకు లేడీ పర్స్ గుర్తు కేటాయించగా ఓటర్లు లేడీ పర్స్ గుర్తు వైపే మొగ్గు చూపుతున్నారు. నిరంతరం గ్రామ అభివృద్దే ధ్యేయంగా పరితపించే ముత్తునూరు శంకరయ్య సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉండగా ఓటర్లు ఆయనకు ప్రచారంలో బ్రహ్మ రథం



పలుకుతున్నారు. గ్రామంలోని గొల్లవాడలో రేషన్ షాపు ఏర్పాటుకు కృషి చేస్తానని, 13 ఆర్ చిన్న కేనాల్ నుండి పోచమ్మ గుడికి సిసి రోడ్డు నిర్మాణం, స్మశాన వాటికలో అంత్యక్రియల నిర్వహణకు వాటర్ సప్లై గొల్లవాడ నుండి బస్టాండ్ ఏరియాకు దూరం ఎక్కువగా ఉండటం వలన ఆటో స్టాండ్ ఏర్పాటు చేస్తానని ఓటర్లకు వివరిస్తున్నారు గ్రామంలో వీధి దీపాలు డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ రెండు పూటలా తాగునీటి సరఫరా చేస్తానని హామీ ఇస్తున్నారు వెళ్లడానికి ఊర చెరువు మత్తడి పై బ్రిడ్జి నిర్మాణం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సహకారంతో కొత్త కుంటకు గోడ నిర్మాణం చేస్తానని ఓటర్లకు తెలియజేస్తున్నారు హైమాస్ లైట్లు, సిసి రోడ్డు నిర్మాణం, గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణం నా ఆశయమని ప్రచారం చేస్తు ప్రచారంలో దూసుకుపోతున్నారు. లక్ష్మీదేవిపల్లిలో ముత్తునూరి శంకరయ్యకు రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ చూస్తే సర్పంచ్ గా గెలవడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# "సర్పంచ్"గా అవకాశం ఇవ్వండి..

## - "సేవకుడిగా" పని చేస్తా.. - "మానాల ను "ఆదర్శ గ్రామం"గా తీర్చిదిద్దుతా..

## - మానాల సర్పంచ్ అభ్యర్థి "మరాటి గంగారెడ్డి



**సూర్య మల్యాల**

సర్పంచ్ గా గెలిపించి అవకాశం ఇవ్వండి. సేవకుడిగా పని చేస్తానని మల్యాల మండలం మానాల గ్రామ సర్పంచ్ అభ్యర్థి మరాటి గంగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు వీధిలైట్లు ఇంటింటికి మంచి నీటి సౌకర్యంతో పాటు గ్రామంలో మౌలిక వసతులు అన్ని కల్పిస్తానని ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు.




వృద్ధులకు పింఛన్లు ప్రభుత్వం నుండి అందే పలు రకాల సంక్షేమ పథకాలు అందిస్తానని హామీ ఇచ్చారు. గురువారం మరాటి గంగారెడ్డి ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామంలోని మహిళలు యువకులు వృద్ధులు గ్రామంలోని అన్ని కుల సంఘాల పెద్దల సహకారంతో సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి జగిత్యాల జిల్లాలోనే ఆదర్శ గ్రామంగాఅభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో సర్పంచ్ గా గెలిచినప్పుడు గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం సిసి రోడ్లు పశువుల తొట్లు పాఠశాలలో మరుగుదొడ్లు మిషన్ భగీరథ అనేక సంక్షేమ పథకాలు చేశానని తెలిపారు గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గెలిచిన వెంటనే బస్సు సౌకర్యం కూడా కల్పిస్తానని అన్నారు.

# తుంగూరులో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో యువరైతు

## - ఆడెపు తిరుపతికి రోజు రోజుకు పెరుగుతున్న ఆదరణ

## - కత్తెర గుర్తు వైపు ఓటర్ల చూపు - గెలుపు ఖాయమంటున్న రాజకీయ విశ్లేషకులు

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ మండలం తుంగూరు సర్పంచ్ అభ్యర్థి ఆడెపు తిరుపతికి ఓటర్లు నిరాజనం పలుకుతున్నారని స్థానికంగా చర్చ కొనసాగుతుంది. యువరైతుగా రైతుల కష్టాలు తెలిసిన ఆడెపు తిరుపతి ఎల్లవేళలా గ్రామాన్ని అంటి పెట్టుకుని ఉంటూ ప్రజా సేవను తన బాధ్యతగా భావించారు. గతంలో తన భార్యను ఎంపిటిసిగా గెలిపించి ఐదు సంవత్సరాలు గ్రామాన్ని విశేష అభివృద్ధి చేసి చూపి అందరి మన్ననలు పొందుతున్న ఆడెపు తిరుపతి గెలుపు ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తుంగూరు సర్పంచ్ స్థానం జనరల్ కు కేటాయించగా గ్రామ ప్రజల్లో నిత్యం కలివిడిగా ఉండే ఆడెపు తిరుపతి సర్పంచ్ గా బరిలో నిలిచాడు. ఆయనకు కత్తెర గుర్తు కేటాయించగా ఓటర్లు ఆ గుర్తు వైపే మొగ్గు చూపుతున్నారు. నిరంతరం గ్రామ అభివృద్దే ధ్యేయంగా పరితపించే ఆడెపు తిరుపతి సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉండగా ఓటర్లు ఆయనకు ప్రచారంలో బ్రహ్మ రథం పలుకుతున్నారు. రైతుల కోసం నూతన సహకార సంఘం ఏర్పాటు, సొంత డబ్బులతో గ్రామపంచాయతీ భవనానికి రెండు గుంటల స్థలం కొనుగోలు, భవన నిర్మాణం, మహిళా సంఘ భవనం ఏర్పాటు, యూత్ స్టడీ రూమ్, రైతుల కోసం శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి దేవస్థానం నుండి దొంతాపూర్ రోడ్డు వరకు తారు రోడ్డు. బస్టాండ్ నుండి రోడ్డం వరకు డ్రైనేజీ నిర్మాణం, మహిళా సంఘాల ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు, గ్రామ ప్రజలకు కోతులు కుక్కల బెడద లేకుండా చర్యలు, యువకుల కోసం క్రీడామైదానం, యూత్ డెవలప్మెంట్ కమిటీ ఏర్పాటు, బస్టాండ్ దగ్గర పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం చేస్తాను అని ప్రచారం చేస్తూ ఓటర్ల ప్రశంసలు పొందుతున్నారు. గ్రామపంచాయతీ నిధులను వార్షిక ఖర్చులను పారదర్శకంగా నిర్వహిస్తానని, ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు ప్రజలకు మధ్యలో దళారులు లేకుండా చేరవేస్తానని, గ్రామంలోని పేద ఆడపిల్లలకి పెళ్లికి పట్టుచీర బహుమతిగా ఇస్తానన్నారు. పాఠశాలలో పేద విద్యార్థుల కోసం, మొదటి



ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఆర్థిక సహాయం కోసం కృషి చేస్తానన్నారు. బతుకమ్మ దసరా సంక్రాంతి వంటి ఉత్సవాలు పండుగలను ఘనంగా నిర్వహిస్తానని, పంటల సమయంలో వ్యవసాయ అధికారులచే రైతు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తానని, సీజనల్ వ్యాధుల సమయంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలు ఏర్పాటుకు కృషి చేస్తానని, గ్రామంలోని గుడిని, బడిని అభివృద్ధి చేస్తానని, సమస్యలు తెలుసుకోవడానికి గ్రామదర్శిని కార్యక్రమం ఏర్పాటు చేస్తానని పార్టీలతో సంబంధం లేకుండా అందరికీ సమానంగా ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని హామీ ఇస్తూ ముందుకు పోతున్న ఆడెపు తిరుపతి కి రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ చూస్తే సర్పంచ్ గా గెలవడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ప్రతిక్షణం ప్రజా సంక్షేమం కోసం పని చేస్తా

## - విద్యావంతుణ్ణి ఆశీర్వదించండి...

## - ఆశీర్వాదంతోనే అభివృద్ధి సాధ్యం...

**సూర్య,ముస్తాబాద్**



ప్రజల ఆశీర్వాదంతో ఓటు వేసి గెలిపిస్తే స్థానిక ఎన్నికల్లో గెలుస్తామని చిగురు నరేష్ ధీమా వ్యక్తం చేశారు.వచ్చే ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని,ప్రతిక్షణం ప్రజలకు అండగా ఉంటానని అన్నారు.స్థానిక ఎన్నికల్లో తనకు అవకాశం కల్పించాలని, ప్రతిక్షణం అందరికీ అందుబాటులో ఉండి అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. ఊరిలో ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందించి పరిష్కరించే దిశగా నడిపించే వ్యక్తిగా గుర్తించి మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి భారీ మెజార్టీతో బదనకల్ గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తారని ఆశిస్తున్న.

# మల్లన్నపల్లి సర్పంచ్ రేస్ ముందంజలో పంతాటి నర్సమ్మ

## - ఉంగరం గుర్తుకు ఓటు వేసి

## - ఆశీర్వదించండి.... అభివృద్ధి చేసి చూపిస్తా

## - గ్రామ అభివృద్దే లక్ష్యంగా బరిలోకి






**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండలం లోని మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ రేస్ లో బిజెపి బలపరిచిన అభ్యర్థి పంతాటి నర్సమ్మ ముందంజలో దూసుకుపోతున్నారు. మంచితనం, కష్టపడే తత్వం ఉన్న నర్సమ్మకు మల్లన్నపల్లి గ్రామ అవసరాలు తెలుసు. రాచపల్లి నుండి విడిపోయి మల్లన్నపల్లి స్వతంత్ర గ్రామ పంచాయతీగా ఏర్పడినప్పటికీ ఇంకా అభివృద్ధికి నోచుకోలేదని, గ్రామాన్ని సమస్యలు పట్టిపీడిస్తున్నాయని, తనకు ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని నర్సమ్మ తెలిపారు. గ్రామ ప్రజలు కూడా కొత్తదనాన్ని కోరుకుంటున్నారని, కేవలం పల్లె అభివృద్దే లక్ష్యంగా సర్పంచ్ బరిలోకి దిగానన్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి, మల్లన్నపల్లె ఆడబిడ్డనైనా తనను ఆశీర్వదించి సర్పంచ్ గా ఒక్క అవకాశం ఇస్తే పల్లె అభివృద్ధిపై అహర్నిశలు శ్రమిస్తానన్నారు. పల్లె ప్రజలు కూడా పంతాటి నర్సమ్మకు ఈసారి అవకాశం ఇచ్చి తమ మద్దతును తెలియజేసే ఆలోచనలో ఉన్నట్లు వినికిడి. ఇలాంటి పరిస్థితే ఉంటే మల్లన్నపల్లి గ్రామంలో సర్పంచ్ గా పంతాటి నర్సమ్మ విజయం పక్కా అని గ్రామ ప్రజలు అంటున్నారు.

# జీవితంలో ఓడి ప్రజల్లో గెలిచిన మహిళ

## - వార్డ్ మెంబర్ గా గెలుపు.. భర్త మరణం

**సూర్య ముత్తారం**





జీవితంలో ఓడి ప్రజల్లో గెలిచిన పోలుదాసరి శ్రీలత. శ్రీలత భర్త పోలుదాసరి శ్రీనివాస్ మంగళవారం రోజు రాత్రి క్రిమిసంహారక మందు తాగి బలవన్మరణానికి పాల్పడగా గమనించిన కుటుంబ సభ్యులు హాస్పటల్ కు తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ గురువారం రోజున మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇదే రోజున స్థానిక సంస్థలు గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించగా వార్డ్ మెంబర్ గా పోటీ చేసిన శ్రీలత గెలుపొందడం జరిగింది. మరణానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# కరీంనగర్ పార్లమెంట్‌లో సత్తా చాటిన బీజేపీ

**- 40కిపైగా స్థానాల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థుల గెలుపు**

**- గత పంచాయతీ ఎన్నికల్లో పార్లమెంట్ మొత్తం పోటీ చేసినా 21 స్థానాలకే పరిమితం**

**- ఈసారి తొలిదశలోనే 40 స్థానాలకుపైగా కైవసం చేసుకున్న కమలనాథులు**

**- కార్యకర్తలకు అండగా ఉంటూ వ్యూహాత్మక ప్రణాళిక రచించిన వైనం**

**- 2, 3 దశల ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ కంటే అధిక స్థానాలు సాధించేలా వ్యూహం రూపొందించిన సంజయ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ సత్తా చాటింది. గత పంచాయతీ ఎన్నికల్లో ఈ పార్లమెంట్ పరిధిలోని మొత్తం 800లకు పై చిలుకు గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు నిర్వహిస్తే.... కేవలం 22 స్థానాల్లో మాత్రమే బీజేపీ బలపర్చిన అభ్యర్థులు గెలిచారు. కానీ ఈసారి మాత్రం కేంద్ర మంత్రి బండి సంజయ్ కమార్ ఆధ్వర్యంలో తొలి దశ ఎన్నికల్లోనే 40కిపైగా స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు విజయ కేతనం ఎగరేయడం విశేషం. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో తొలిదశ ఎన్నికల్లో 160 స్థానాల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థులు పోటీ చేశారు. అందులో నాలుగో వంతుకుపైగా స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు గెలుపొందడం విశేషం. తొలిదశ ఎన్నికల్లో గెలిచిన మరో 10 మందికి ఇండిపెండిటంట్ అభ్యర్థులు సైతం బండి సంజయ్ సమక్షంలో బీజేపీ గూటికి చేరేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు జిల్లా బీజేపీ నేతలతో, బండి సంజ య్ తో మంతనాలు జరుపుతున్నారు. కేంద్ర నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళు గా గ్రామాల అభివృద్ధికి నయాపైసా కూడా ఇయ్యకపోవడమే ఇందుకు కారణమని ఇండిపెండెంట్ అభ్యర్థులు చెబుతున్నారు. పైగా బండి సంజయ్ ఎంపీగా, కేంద్ర మంత్రిగా కొనసాగుతన్నందున ఎంపీ లాడ్స్, సీఎస్సార్ ఫండ్స్ తోపాటు కేంద్రంతో మాట్లాడిన అత్యధిక నిధులను గ్రామ పంచాయతీల అభివృద్ధికి తీసుకొచ్చే అవకాశముందని వారు భావిస్తున్నారు. బండి సంజయ్ సైతం... గ్రామాల అభివృద్ధిపై తాను ప్రత్యేక చొరవ తీసుకుని వివిధ రూపాల్లో నిధులు తీసుకొస్తానని పలుమార్లు చెప్పడంతో బీజేపీలో చేరితేనే తమ గ్రామాలకు ప్రయోజనం ఉంటుందని భావిస్తున్న పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులు ఈ మేరకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. పార్టీ గుర్తుల్లేకుండా ఎన్నికలు జరుగుతుండటంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రచారం చేయలేదు. కానీ బీజేప పక్షాన పోటీ చేస్తున్న అభ్యర్థులందరితో నిరంతరం టచ్ లో ఉన్నారు. వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితిని వారికి వివరిస్తూ... అప్రమత్తం చేస్తూ వచ్చారు. టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పోల్ మేనేజ్మెంట్ పై పలు సూచనలు చేశారు. చివరి నిమిషం వరకు అభ్యర్థుల పరిస్థితిపై ఆరా తీస్తూనే గెలుపు తీరానికి చేర్చడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవడం గమనార్హం. వాస్తవానికి తొలి దశ ఎన్నికల్లో 30 స్థానాల్లో మాత్రమే విజయం సాధిస్తామని బీజేపీ నేతలు అంచనా వేశారు. 2, 3 దశ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ధీటుగా స్థానాలను కైవసం చేసుకునే అవకాశాలు ఉన్నాయని భావించారు. కానీ తొలిదశలోనే అనుకున్నదానికంటే ఎక్కువ సీట్లు రావడంతో బీజేపీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి.

# జిల్లాలో మొదటి విడత పోలింగ్ శాతం 77.68 నమోదు

**- మొత్తం 2,18,194 ఓట్లలో పోలైన ఓట్లు 1,69,846**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి విడత ఎన్నికల పోలింగ్ 77.68 శాతం నమోదు అయింది. భీమారం, ఇబ్రహీంపట్నం, కథలాపూర్, కోరుట్ల, మల్లాపూర్, మేడిపెల్లి, మెట్ పెల్లి మండలాల్లో గురువారం పోలింగ్ నిర్వహించారు. 7 మండలాల్లో కలిపి మొత్తం ఓట్లు 2,18,194 ఉండగా పోల్ 1,69,846 అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 77.68 శాతం పోలింగ్ నమోదు అయింది.

**- మండలాల వారిగా ఓటర్లు నమోదు అయిన పోలింగ్ శాతం**

భీమారంమండలంలో మొత్తం ఓటర్లు 17,577మంది ఉండగా, 13,476 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 76.67 శాతం నమోదు అయింది.

ఇబ్రహీంపట్నం మండలంలో మొత్తం ఓటర్లు 30,465 మంది ఉండగా, 23,802 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 78.13 శాతం నమోదు అయింది. కథలాపూర్ మండలంలో మొత్తం ఓటర్లు 37,516 మంది ఉండగా, 28,042 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 74.75 శాతం నమోదు అయింది. కోరుట్ల మండలంలో మొత్తం ఓటర్లు 31,243 మంది ఉండగా, 24,617 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 78.79 శాతం నమోదు అయింది. మల్లపూర్ మండలంలో మొత్తం ఓటర్లు 41,103 మంది ఉండగా, 32,913 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 80.07 శాతం



నమోదు అయింది. మేడిపెల్లి మండలంలో మొత్తం ఓటర్లు 24,251 మంది ఉండగా, 18,777 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.43 శాతం నమోదు అయింది. మెట్ పెల్లి మండలంలో మొత్తం ఓటర్లు 36,039 మంది ఉండగా, 27,859 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.3 శాతం నమోదు అయింది. కాగా జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

# ఇబ్రహీంపట్నం మండలంలో సర్పంచ్ ఎన్నికలు పూర్తి

**- పలు గ్రామాల్లో ఉత్కంఠభరిత ఫలితాలు, భారీ మెజారిటీలతో విజేతలు**

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం మండల పరిధిలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పలు గ్రామాల్లో ఆసక్తికర ఫలితాలు వెలువడ్డాయి. ఎక్కడికక్కడ విజేతల మద్దతుదారులు సంబరాలు జరుపుకుని కోలాహలం సృష్టించారు.

తిమ్మాపూర్ తండాలో మెగావత్ లత 12 ఓట్ల మెజారిటీతో గెలుపొందగా, మూలరాంపూర్‌లో కనుగంటి లాస్య, యమాపూర్‌లో కనుక నాగేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.




పకిరకొండాపూర్‌లో తోట రమేష్ 21 ఓట్లతో విజయం సాధించారు. ఎర్రపూర్ సర్పంచ్‌గా తోగరి రచనా గెలుపొందగా, కేశవాపూర్‌లో బోనగిరి స్వాతి భారీగా 231 ఓట్ల మెజారిటీతో విజయం నమోదు చేశారు. బట్టిపూర్‌లో సంగెం అమృత సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. కోజంకోతూర్‌లో చల్లా రక్షిత 260 ఓట్ల భారీ మెజారిటీతో గెలవగా, కోమటికొండపూర్‌లో కొప్పేల పద్మజ 51 ఓట్లతో విజయం సాధించారు. ఎర్దండి గ్రామంలో కల్లెద గంగాధర్ 152 ఓట్ల మెజారిటీతో దాసరి చిన్న రాజన్నపై గెలుపొందగా, అమ్మక్కపేట్‌లో కశిరెడ్డి భాస్కరరెడ్డి 157 ఓట్ల మెజారిటీతో విజయాన్ని దక్కించుకున్నారు. మండలంలోనే అత్యధిక మెజారిటీగా గోదూరులో బండి రాజేశ్ 1875 ఓట్ల తేడాతో ఘన విజయం సాధించారు. డబ్బా గ్రామ సర్పంచ్‌గా పుప్పాల లక్ష్మీ 127 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఫలితాల నేపథ్యంలో మండలవ్యాప్తంగా విజయోత్సవాలు ఉత్సాహంగా కొనసాగాయి.

# పల్లెల్లో గెలిచిన సర్పంచులు వీరే.....

**సూర్య రామడుగు**





పల్లెల్లో జరిగిన పంచాయతీ సర్పంచ్ స్థానాల కోసం జరిగిన ఎన్నికల్లో రామడుగు మండలంలో గెలుపొందిన విజేతలు వీరే... వివరాలలోకి వెళితే రామడుగు మండలం గుండి గుమ్మడి మల్లేశం లక్ష్మీపూర్ ద్యావ అనంతరెడ్డి వెంకట్రావుపల్లి కత్తి సమత మధు రామచంద్రాపూర్ కడారి రాజేశం తిరుమలాపూర్ మోడీ రవీందర్ దతోజిపల్లి గంట్ల అంజలి రవీందర్ రెడ్డి మోతే బత్తిని భవాని షానగర్ గునుకొండ అశోక్ కుమార్ వెదిర శనిగరపు అంజనీ కుమార్ కోరుటపల్లి మేకల ప్రభాకర్ యాదవ్ వన్నారం గుంట ఓం ప్రకాష్ పందికుంటపల్లి కటకం లావణ్య దేశరాజుపల్లి ఎలుకపల్లి లచ్చయ్యగ్రామాల సర్పంచులుగా తమ సమీప అభ్యర్థులపైగెలుపొందారు.

# ఏసిటిఓ లకు గెజిటెడ్ హెూదా కల్పించండి

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్రంలో వాణిజ్య పన్నుల శాఖలో పని చేస్తున్న ఏసిటిఓ లకు గెజిటెడ్ హెూదా కల్పించాలని తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ గతంలో అప్పటి సిఎస్ సోమేశ్ కుమార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. దాదాపు 8 సంవత్సరాల నుండి ఇప్పటి వరకు రాష్ట్రంలో వాణిజ్య పన్నుల శాఖలో పని చేస్తున్న ఏసిటిఓ లకు గెజిటెడ్ హెూదా కల్పించకపోవడం చాలా విచారక రమైన విషయం అని ఆయన అన్నారు. అప్పటి చీఫ్ సెక్రటరి సోమేశ్ కుమార్ మొట్టమొదటి తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన పి.ఆర్.సి కమిషన్ కు లేఖ రాస్తూ ఏసిటిఓ లకు గెజిటెడ్ హెూదా ఇవ్వొచ్చా లేదా అని అడగగా అప్పటి పి.ఆర్.సి కమిషన్ ఏసిటిఓ లకు గెజిటెడ్ హెూదా ఇవ్వొచ్చని లేక ఇవ్వటం జరిగిందని అన్నారు. ఆర్థిక శాఖలో వాణిజ్య పన్నుల శాఖలో పని చేస్తున్న ఏసిటిఓ లకు గెజిటెడ్ హెూదా ఇచ్చిన ఆర్థిక శాఖ పై భారం ఏమైనా పడుతుందా అని అడగగా ఎలాంటి ఆర్థిక భారం పడదు అని ఆర్థిక శాఖ చెప్పటం జరిగిందని, జీడి సర్వీసెస్ కూడా ఏసీ టీవో గెజిటెడ్ హెూదా ఇవ్వచ్చని చెప్పడం జరిగింది. మళ్లీ ఏమైనా ఇబ్బం దులు సర్వీస్ లో ఇబ్బందులు ఏదైనా ఇబ్బందులు వస్తాయా అని లా సెక్షన్ కు పంపించిన ఎటువంటి ఇబ్బందులు రావని వారు చెప్పటం జరిగిందని ఆయన అన్నారు. సంవత్సరాలుగా పదోన్నతి ఫైలు తిరుగు తుంది తప్ప పని జరగటం లేదని అన్నారు. ఈ విషయాన్ని మంత్రులు పొన్నం ప్రభా కర్, సీతక్క లతో పాటు పలువురు ఎమ్మెల్యేలకు సైతం విజ్ఞప్తి చేశామని, కానీ దీనిపై ఎలాంటి నిర్ణయం జరగలేదని అన్నారు. ఇప్ప టికైనా ప్రభు త్వం స్పందించి తమ న్యాయమైన కోరికను పరిష్కరిం చాలని ఆయన కోరారు.

# ముత్తారం మండల నూతన సర్పంచులు వీరే...

**సూర్య ముత్తారం**

ముత్తారం మండల నూతన సర్పంచులు వీరే. ముత్తారం మండలంలో 15 గ్రామ పంచాయతీలకు మొదటి విడత పోలింగ్ గురువారం జరిగింది. ఇందులో ముత్తారం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా సుధాడి రవీందర్ రావు, ఖమ్మంపల్లి నక్క రాజేశ్వరీ, లక్కారం అత్తె చంద్రమౌళి, సీతంపేట ఇండ్ల క్రిష్ణవేణి, జిల్లలపల్లి గడ్డం రాజేశం, హరిపురం మెంగాని సమత, మైదంబండ బియ్యాని శివకుమార్, దరియాపూర్ రాపెల్లి రాజయ్య, పోతారం ఊట్ల చరణ్, మచ్చుపేట చిలువేరు జ్యోతి, రామకృష్టాపూర్ తాని ప్రభాకర్, పారుపల్లి చొప్పరి సంపత్, అడవీ శ్రీరాంపూర్ బొంతల అన్నపూర్ణ, కేశనపల్లి పెగడ తిరుమల, ఓడేదు పోతిపెద్ది కవిత సర్పంచ్‌లుగా విజయం సాధించారు. సుధాటి రవీందర్ రావు అత్యధికంగా 1144 ఓట్ల మెజార్టీ సాధించారు. అత్యల్ప మెజార్టీ సీతంపేట సర్పంచిగా ఇండ్ల కృష్ణవేణి మూడు ఓట్లు సాధించారు.



# పోలింగ్ కేంద్రాలను భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర






**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని సదాశివనగర్ మండలం కామారెడ్డి మండలం వడ్లూర్-ఎల్లారెడ్డి, మర్కల్, సదాశివనగర్, గోకుల్ తండా,రామారెడ్డి గ్రామ పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర పరిశీలించారు.ఈ సందర్భంగా సిబ్బంది, భద్రతా ఏర్పాట్లు పరిశీలన అలసటగా ఉన్న వృద్ధురాలికి ఎస్పీ రాజేష్ చంద్ర వీల్‌చైర్ అందించి సహాయంచేసి బాసటగా నిలిచారు. ఎన్నికలను శాంతియుత నిర్వహణకు పోలీసుల అప్రమత్తత గా ఉండాలని సూచించారు. జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర వడ్లూర్, ఎల్లారెడ్డి, మర్కల్, సదాశివనగర్, గోకుల్ తండా, రామారెడ్డి గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీగ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత సందర్భంగా, సదాశివనగర్ మండల పరిధిలోని వడ్లూర్%-%ఎల్లారెడ్డి, మర్కల్, సదాశివనగర్, గోకుల్ తండా, రామారెడ్డి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎసీ యం. రాజేష్ చంద్ర ప్రత్యక్షంగా పరిశీలించారు.పోలింగ్ ప్రక్రియ, భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు .ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధులతో ముచ్చటించిన జిల్లా ఎస్పీపోలింగ్ బందోబస్తే పరిశీలనకు వెళ్ళిన ఎస్పీ కి ఒక వృద్ధురాలు ఓటు హక్కు వినియోగించుకొని అలసటతో కొద్ది దూరములో కూర్చున్నది. అది గమనించి ఆమె వద్దకు వెళ్ళి మాట్లాడి ఓటు హక్కు వినియోగంపై వారి అనుభవాలను తెలుసుకున్నారు. నడిచే ఓపిక లేకున్నా పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధులకు స్వయంగా పలకరించి అభినందనలు తెలియజేశారు. సదాశివనగర్ మండల కేంద్రంలోని సదాశివనగర్ పోలింగ్ కేంద్రంలో ఓ మండల కేంద్రంలోనివృద్ధురాలు ఓటు వేసిన తర్వాత బయట కింద కూర్చుని ఉన్నది గమనించిన ఎస్పీ వెంటనే ఆమె వద్దకు వెళ్లి కారణంఅడిగారు. ఆమెకు నడవడంలో ఇబ్బంది ఉన్నట్టు తెలిసి, ఎస్పీ స్వయంగా వీల్‌చైర్ తెప్పించి ఆమెను అందులో కూర్చోబెట్టి సహాయంచేశారు. ఈ ఆప్యాయ సహాయానికి వృద్ధురాలు ఎస్పీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.రామారెడ్డి మండలంలోనిరామారెడ్డి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తుండగా ఒక తల్లి తన 1 సం. చిన్న పాపను ఎత్తుకుని ఓటు వేయడానికి వస్తున్నది, గమనించిన జిల్లా ఎస్పీ ఆమె దగ్గరకు “అంతా చిన్న పాపను తీసుకుని వచ్చి ఓటు హక్కు వినియోగించడం నిజంగా అభినందనీయం అమ్మ తెలిపుతూ పలకరించారు. జిల్లాలో ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసులు అందరూకూడా అప్రమత్తంగా పనిచేస్తున్నారని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తయ్యే వరకు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.

## కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంబరాలు


**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నేత ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ బలపరిచిన అభ్యర్థులు గెలుపు సాధించడంతో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పండుగ వాతావరణం ఏర్పడింది. కామారెడ్డి నియోజకవర్గం లో 75 శాతం కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ఎన్నికల ఫలి తాలు వెలువడిన వెంటనే కార్యాల యం ఎదుట భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక నాయకులు చేరుకున్నారు. డప్పుల. వాయిద్యాల మధ్య సంబురాలు జరుపుకున్నారు. పార్టీ జెండాలు ఊపుతూ “కాంగ్రెస్ జిందా బాద్”, “షబ్బీర్ అలీ నాయ కత్వం వర్ధిల్లాలి” అంటూ నినాదాలు చేశా రు. రాష్ట్ర యువజన నాయకుడు మహమ్మద్ ఇలియాస్ గారు మాట్లా డుతూ,షబ్బీర్ అలీ నాయకత్వం లో క్రమశిక్షణతో కూడిన కార్యకర్తల ప్రచారం, స్థానిక సమస్యలను పరిష్కరి స్తున్న ధోరణి పార్టీ అభ్యర్థుల విజయంలో కీలకమైందని తెలిపారు.ప్రజలు కాంగ్రెస్‌పై మరోసారి నమ్మకం ఉంచడం ప్రజా పాలన తో తమకు మరిం త బాధ్యతను ఇచ్చిందనిఅన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకొని స్వీట్‌లు పంచుకుని విజయోత్సా హాన్ని వ్యక్తం చేశారు. జిల్లాలో పార్టీ మరింత బలపడే దిశగా ఇది మంచి సంకేతమని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల లో గెలుపొందిన వార్డు సభ్యులు తోపాటు సర్పంచులు ఇతర జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు యువజన కాంగ్రెస్ కమిటీ ఎన్ ఎస్ యు ఐ విభాగా ల అధ్యక్షులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 90 ఏళ్ల వృద్ధురాలి ఆశీర్వాదాలు తీసుకున్న మాజీ జెడ్పిటిసి

**సూర్య, నాగిరెడ్డి పేట్**



మండలం జలాల్పూర్ గ్రామానికి చెందిన 90 ఏళ్ల వృద్ధురాలు హైమావతి తొమ్మిదోసారి కాశీ విశ్వనాథ స్వామివారిని దర్శించుకుని తిరిగి స్వగ్రామానికి క్షేమంగా చేరుకున్న సందర్భంగా గురువారం మాజీ జెడ్పీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్థానిక మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి ఆమె ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా హైమావతిని శాలువాతో సత్కరించి, సన్మానించారు. ఆమె ఆశీర్వాదం స్వీకరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ నరసింహరావు, టీచర్ మాధురి, గురుస్వామి శ్రీనివాస్, భూదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళి తప్పక పాటించాలి

**- ఎస్సై బొజ్జ మహేష్**

**సూర్య ఎల్లారెడ్డి**



కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఐపీఎస్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డిలో ఎస్ఐ బొజ్జ మహేష్ కళ్యాణి, తిమ్మారెడ్డి, అన్నాసాగర్ గ్రామ ఓటర్లతో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఎస్సై బొజ్జ మహేష్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఎంసీసీ నిబంధనలను కచ్చితంగా పాటించి, గ్రామంలో ప్రశాంతంగా, స్వేచ్ఛగా ఓటింగ్ జరిగేందుకు సహకరించాలని ప్రజలను కోరారు. వ్యక్తిగత దూషణలు, ఇతర వర్గాలను కించపరిచేలా వ్యాఖ్యలు చేసినా, లేదా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేసిన, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. 12వ తేదీ సాయంత్రం 5 గంటల తర్వాత ఎలాంటి ప్రచారం నిర్వహించకూడదని స్పష్టంగా తెలియజేశారు.ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాలలో సెల్‌ఫోన్‌లకు అనుమతి ఉండదని ప్రజలకు తెలిపారు.పోలింగ్ కేంద్రం చుట్టూ ఉన్న 200 మీటర్ల పరిధిలో నివసించే వారు ఇతర వ్యక్తులు తమ ఇళ్ల వద్ద గుమికూడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.ఇలా పౌరుల సహకారంతో ఎన్నికలు శాంతియుతంగా జరగాలని అన్నారు ఈ కార్య క్రమం లో ఏ ఎస్ ఐ దేవ గౌడ్ ,పోలీసులు రాజేశ్వర్,సంజీవ్ లు వున్నారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని గెలిపించండి

**- అభివృద్ధికీ పార్టీ అండ**

**- ఆకుల లలిత,తాహెర్ బిన్ హందాన్**

**సూర్య మాక్లూర్**

మాక్లూర్ లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సాయినేని వెంకటేశ్వర్ రావును గెలిపించాలని గురువారం కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే ఆకుల లలిత,ఉర్దూ అకాడమీ ఛైర్మెన్ తాహెర్ బిన్ హందాన్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిని గ్రామస్తులు గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విండో మాజీ ఛైర్మెన్ రమణ రావు,మాజీ సర్పంచ్ రాజు,ఆరిఫ్,అరుణ్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### భారీ మెజారిటీతో గెలుపొందిన మల్లు పేట

## సర్పంచ్ రమ! ప్రత్యర్థికి దక్కని డిపాజిట్!!

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని సదాశివనగర్ మండలం మల్లుపేట గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆకారం రమా 280 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. గ్రామంలో 345 ఓట్లు పోలుకాగా ఆకారం రమాకు 310 ఓట్లు వచ్చాయి. టి టిఆర్ఎస్ పార్టీకి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన పొన్న సరితకు 31 మాత్రమే రావడం జరిగిందని ఎన్నికల అధికారి ప్రకటించారు. నోట కింద ఐదు ఓట్లు పోలయ్యాయి. భారీ మెజారిటీతో నమ్మకంతో గెలిపించిన గ్రామ ప్రజలకు కొత్తగా ఎన్నికైన సర్పంచ్ ఆకారం రమా మహేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## రామడుగు మండల సర్పంచులు వీరే..

**సూర్య రామడుగు 02**

1.చిప్పకుర్తి గాదే మధుకర్రెడ్డి స్వతంత్ర ఓసీ
2.దత్తోజిపేట్ గంట్ల అంజలి రవీందర్ రెడ్డి బీఆర్ఎస్ ఓసీ
3. దేశారాజ్ పల్లి ఎల్కపల్లి దేవమ్మ- లచ్చయ్య కాంగ్రెస్ బీసీ కురుమ
4. గోలిరామయ్య పల్లి నునుగొండ అంజలి - నరేష్ స్వతంత్ర మున్నూరుకాపు
5.గోపాల్రావుపేట్
6.గుండి గుమ్మడి మల్లేశం
7.కిష్టాపూర్ వేల్పుల మల్లేశం కాంగ్రెస్ ఎస్సీ
8. కొక్కెరకుంట జాడి శారద
9. కొరటపల్లి మేకల మహేశ్వరి బీజేపీ బీసీ యాదవ్
10. లక్ష్మీపూర్ దేవ అనంతరెడ్డి కాంగ్రెస్ రెడ్డి
11.మోతె బత్తిని భవాని ప్రవీణ్ బీఆర్ఎస్ బీసీ గౌడ్
12.పందికుంటపల్లి దయ్యాల లత బీజేపీ బీసీ కురుమ
13. రామడుగు
14. రాంచంద్రాపూర్ కడారి రాజేశం కాంగ్రెస్ బీసీ కురుమ
15.రంగశాయిపల్లి గుడ్ల శేఖర్ బీఆర్ఎస్ బీసీ కురుమ
16.రుద్రారం భీమ యశోద కాంగ్రెస్ ఎస్సీ
17.షానగర్ గునుకొండ శైలజ బీఆర్ఎస్ ఎస్సీ
18.శ్రీరాములపలి ఒంటెల సుగుణారెడ్డి బీఆర్ఎస్ రెడ్డి (ఏకగ్రీవం)
19.తిర్మలాపూర్ మోడీ రవీందర్ బీజేపీ బీసీ మున్నూరుకాపు
20.వన్నారం గుంట ఓదెలు అలియాస్ ఓంప్రకాష్
21.వెదిర శనిగరపు అంజనీకుమార్ కాంగ్రెస్ ఎస్సీ
22. వెలిచాల
23. వెంకట్రావుపల్లి కత్తి సమత స్వతంత్ర బీసీ గౌడ్ లు

సర్పంచులుగా ఎన్నికయ్యారు. ఇందులో గోపాలరావు పేట వెలిచాల రామడుగు గ్రామాల కౌంటింగ్ రాత్రి 10 గంటలవరకు వెలువడలేదు.

## ప్రభుత్వ ఆసుపత్రిపై పెరుగుతున్న నమ్మకం

**- లాప్రోస్కోపీతో క్లిష్టమైన సర్జరీలు పూర్తి**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రభుత్వ ఆసుపత్రి అంటే పేదవాడికి చివరి ఆశ్రయం కాదు, ఉత్తమ వైద్యం లభించే కేంద్రం అని నిరూపిస్తున్నారు పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రి వైద్యులు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో ఉన్న అపనమ్మకాన్ని చెరిపివేస్తున్నారు. ఒకప్పుడు పెద్ద కోతలతో గంటల తరబడి జరిగే అత్యంత క్లిష్టమైన సర్జరీలు ఇప్పుడు అత్యాధునిక లాప్రోస్కోపీ పద్ధతుల ద్వారా జిల్లా ఆసుపత్రిలో విజయవంతంగా పూర్తి చేస్తున్నారు. తురకల మద్దికుంట గ్రామానికి చెందిన మహిళ తీవ్రమైన కడుపు నొప్పితో ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రికి రాగ పరీక్షించిన డాక్టర్ సాయి ప్రసాద్ అపెండిక్స్ అని తేల్చి గురువారం లాప్రోస్కోపీ ద్వారా సర్జరీని విజయవంతం చేశారు. కూనారం గ్రామానికి చెందిన యువకుడు తీవ్రమైన కడుపు నొప్పితో ఆసుపత్రిలో అడ్మిట్ కాగా పరీక్షించిన వైద్యులు గ్లాడ్ బ్లాడర్ లో రాళ్లు ఉన్నాయని గుర్తించి లాప్రోస్కోపీ ద్వారా ఆ రాళ్లను తొలగించారు. లాప్రోస్కోపిక్ టెక్నాలజీ అందుబాటులోకి రావడం వైద్యరంగంలో ఒక మైలురాయి అని ఇది రోగికి తక్కువ ఒత్తిడిని కలిగించి, మెరుగైన జీవితాన్ని అందిస్తోందనీ ఎన్నో రకాల సర్జరీలను లాప్రోస్కోపీ ద్వారా పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా పూర్తి చేస్తున్నారని ప్రజలందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ కోరారు.అనంతరం సర్జరీలను విజయవంతం చేసిన డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ విష్ణు చంద్రిక, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రామం, డాక్టర్ స్వాతి, రేడియాలజీ వైద్యులు డాక్టర్ సుప్రియ, డాక్టర్ సంధ్యారాణి లను సూపరిం టెండెంట్ శ్రీధర్ ప్రత్యేకంగా అభినం దించారు.